ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121494

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
ఒక సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజరీ,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 322 | విజయవాడ, మే 27, 1970 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

మత శక్తులను ఎదుర్కొనడానికి కొత్త కాంగ్రెసు కంకణం

ఆర్. ఎస్. ఎస్., జనసంఘ్, శివసేనల "ఫాసిస్టు ధోరణుల"కు నిరసన

ప్రజలనుంచి వీరిని దూరం చేయడమే పస్తుత కల్లోలాలకు పరిష్కారమని ఢిల్లీ సభ అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 26—

దేశ రాజకీయాధికారాన్ని చేజిక్కించుకొనడానికి, తాను తలపెట్టిన అభ్యుదయకర చర్యలను అడ్డుకునేందుకు మత సమస్యను స్వార్థపరులు వాడుకొంటున్నారని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఆరోపించారు.

ఆర్. ఎస్. ఎస్., జనసంఘ్, శివసేన, తదితర మత సంస్థలపైన రాజకీయ స్థాయిలో సమగ్రమైన యుద్ధం ప్రకటించాలని ఢిల్లీలో జరిపిన కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యకర్తల సమావేశం శపథం తీసుకున్నది.

అధికారపక్షం కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రధాన కార్యకర్తల సభ మొదటిరోజు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆమె ఈ విషయం చెప్పారు.

"పాత కార్యకర్తలు, ఈ ఫాసిస్టుశక్తులను రాజకీయస్థాయిలో ఎదుర్కొనాలి" అని ఆమె విజ్ఞప్తిచేశారు.

ఒక జాతి, సంస్కృతి, లేదా ఒక మతం మరొక జాతికన్న, మరొక మతంకన్న గొప్పదన్న ధోరణులే ఫాసిజానికి దారి తీశాయని శ్రీమతి గాంధి అన్నారు.

పార్టీ సెక్యులర్ స్వభావాన్ని కార్యకర్తలు కాపాడాలని చెప్పారు. కాంగ్రెస్ వాదులు చిత్తశుద్ధితో, జీవిత దృక్పథంలో అన్ని మతాలపట్ల సమాన గౌరవాదరాలను ప్రకటించాలని శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

మతతత్వ రాజకీయాలపై పోరుసాగిస్తున్న పార్టీలమధ్య రాజకీయస్థాయిలో కమ్యూనిస్టులతో సహా సెక్యులర్ పార్టీలన్నీకలిసి ఎదుర్కొనవలసి వుంటుందని నేటిఉదయం సమావేశం చర్చలలో స్థూలాభిప్రాయం ప్రకటితమైంది.

మతతత్వ సమస్యపై నాలుగు గంటల సేపు చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న నాయకులలో ఎక్కువ మంది. మతపిశాచిని పారద్రోలడానికి కేవలం మతసంస్థలను నిషేధించితేనే చాలదని అభిప్రాయపడ్డారు.

మత పిశాచిని ఎదుర్కొనాలంటే ఒక రాజకీయ వ్యూహాన్ని రూపొందించుకోవలసి వున్నదని వ్యా ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ చెప్పారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాన్ని, తదితర చట్టాలను, మతతత్వ శక్తులను అణచడానికి వినియోగించవలసిందుకు ప్రభుత్వాన్ని కొందరు విమర్శించారు.

మతకల్లోలాలు తలెత్తకుండా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాల యంత్రాంగం కట్టుదిట్టాలు చేసుకోవాలని హోం మంత్రి శ్రీ చవాన్ చర్చను ప్రారంభిస్తూ సూచించారు.

ఈ సందర్భంగా ఆయన శివసేన, జనసంఘ్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్.ఎస్.). జమాత్—యి ఇస్లామి సంస్థలను మత సంస్థలుగా పేర్కొన్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 26—విజయవాడలో నేటి గరిష్ఠ-ఉష్ణోగ్రత 100.4 డిగ్రీలు వున్నది.

బీహార్‌లో నక్సలైట్ చర్యల పెరుగుదల

రెవిన్యూ మంత్రి ఒప్పుకోలు

పాట్నా, మే 26— రాష్ట్రంలో నక్సలైట్ కార్యకలాపాలు నానాటికి పెరుగుతున్నట్టు బీహార్ రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖర్ సింగ్ నేడు రాష్ట్ర శాసనమండలిలో అంగీకరించారు.

ఈ కార్యకలాపాలను ప్రభుత్వం తూర్పుకతలో గమనిస్తున్నదని శ్రీ సింగ్ చెప్పారు.

రాష్ట్రంలో ఇప్పటివరకు 500 మంది నక్సలైట్లను అరెస్టు చేసినట్టు ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

శరణ్‌జిల్లా భాట్నా గ్రామంలో దాంబుల తయారీ ఫ్యాక్టరీని కనుగొన్నట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

ఎన్నికల చిహ్నం వివాదం

శ్రీమతి తారకేశ్వరి సిన్హా వ్యాసాలు

పార్లమెంటరీ పార్టీలో చర్చించినట్టు కొత్త కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, మే 26— శ్రీమతి తారకేశ్వరి సిన్హా "దర్యాప్తు రహితమైన వ్యాసాలు" వ్రాసినందుకు పార్లమెంటరీ వ్యా సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు సభ్యులు లాంఛనంగా నిరసన తెలియజేశారని అధికార కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.డి. శర్మ ఎన్నికల కమిషన్ ముందు చెప్పారు.

కాంగ్రెసు ఎన్నికల చిహ్నం వివాదంపై ఎన్నికల కమిషన్ ముందు సాక్ష్యమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

రాజ్యసభలో ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ప్రశ్న వేసినందు సమాధానం చెబుతూ ఆయన పై విధంగా చెప్పారు.

ఆగస్టు ఆరవ తేదీన జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశానికి శ్రీ నిజలింగప్ప హాజరైనారని శ్రీమతి తారకేశ్వరి సిన్హా వ్యాసాల్ని గురించి శ్రీ విటిండ్ సింగ్ ప్రస్తావించగా సభ్యులమధ్య తీవ్ర వాగ్వివాదం జరిగినదని శ్రీ శర్మ చెప్పారు.

దీని ఫలితంగా నిలువుపు సభ్యులు సమావేశం నుంచి బయటకు వచ్చారని ఆయన అన్నారు.

సభ్యులు పార్లమెంటులో సరిగా వ్యవహరించేటట్టు చూడడం పార్లమెంటరీ పార్టీ కర్తవ్యమని ఆయన చెప్పారు. వారు సరిగా వ్యవహరించని పక్షంలో వారిపై తగు చర్య గైకొనవచ్చునని శ్రీ శర్మ చెప్పారు.

శ్రీమతి సిన్హాపై క్రమశిక్షణ చర్య గైకొనవలసిందిగా పార్టీ సిఫారసు చేసిందా? అని ప్రశ్నించగా "సిఫారసు చేసింది" అని శ్రీ శర్మ సమాధానం చెప్పారు. ఆగస్టు ఆరవ తేదీన జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కొంతమంది సభ్యులు శ్రీ నిజలింగప్పకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలియచేశారు. ఈ విషయాన్ని తాను నిజలింగప్పకు తెలియచేశానని శ్రీ నిజలింగప్ప చెప్పారని శ్రీ శర్మ వెల్లడించారు.

అన్ని జిల్లాలలో భూసార పరీక్ష ప్రయోగశాలలు

సంవత్సరాంతానికి నెలకొల్పనున్నట్లు

కాకినాడలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ వెల్లడి

కాకినాడ, మే 26—

రాష్ట్ర సంవత్సరాంతానికి అన్ని జిల్లాలలో భూసార పరీక్ష ప్రయోగశాలలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సంకల్పించినట్టు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డి వెల్లడించారు.

వ్యవసాయ శాస్త్రోద్యోగుల ప్రాంతీయ సమావేశం తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు.

ఈ సమావేశానికి శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన ఉద్యోగులు హాజరైనారు.

చతుర్థ ప్రణాళిక అవధికి అనుగుణంగా 270 వేల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యసాధనకు గల మార్గాలను గురించి ఈ సమావేశంలో చర్చించినట్టు శ్రీ టి. వి. రెడ్డి చెప్పారు.

ఈ లక్ష్యాన్ని అధికంగాలుబడి పెచ్చే వంగడాలను, ఎక్కువ ఎరువులనుపయోగించడం ద్వారా సాధించవచ్చునని ఆయన చెప్పారు.

భూసార పరీక్ష కేంద్రాలు భూమిని పరీక్షించి, ఎరువుల వినియోగాన్ని గురించి రైతులకు సలహాలిస్తాయని శ్రీ టి. వి. రెడ్డి వివరించారు.

అధ్యతన భావిలో బీహార్ పక్షత్వానికి ఎట్టి ప్రమాదం లేదట

కొత్త కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ అభిప్రాయం

పాట్నా, మే 26— అధ్యతన భావిలో అధికారంలో వున్న అన్ని పార్టీల సంఘటనకు ఎట్టి ముప్పు రేపని బీహార్ అధికార కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ అభిప్రాయపడింది.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని సమీక్షించడానికి పార్టీ నేడు సమావేశమైనది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ దరోగాప్రసాద్‌రాయ్ పత్రికలవారితో మాట్లాడుతూ పార్టీ లోగడ వలెనే సమైక్యంగా వున్నదని చెప్పారు.

సభ్యులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను, పునఃసంస్కరణల చర్యలను గురించి ప్రసంగించారని ఆయన అన్నారు.

అయిదు ఎకరాల భూకమతాలపై శిస్తును రద్దుచేస్తూ ప్రభుత్వం గైకొన్న చర్యలను సభ్యులు ఆమోదించారని ఆయన అన్నారు.

ఎక్కువ ఎత్తుకు పెరగకుండా ప్రతిపాదనలు చేస్తున్న ప్రమాణాలను గురించి వ్యాఖ్యానిస్తూ, అది ఎప్పుడు వుండేదేనని ఎన్. ఎస్. పి. లో ఇటీవల వచ్చిణామాల దృష్ట్యా ప్రతిపాదనలు సమైక్యమై, ఒక సంఘటనగా ఎన్నికలు జరపాలని శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ చెప్పారు.

ఎగుమతిదార్ల తోడ్పాటుకు వాణిజ్య అభివృద్ధి సంస్థ

జులై ఒకటవ తేదీనుంచి ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 23— ఎగుమతి దార్లకు సహాయం చేయడానికి ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయబడిన వాణిజ్య అభివృద్ధి సంస్థ జులై 1 వ తేదీనుంచి పనిచేయడం ప్రారంభించగలదని అనుకుంటున్నారు.

ఈ సంస్థకాన్ని ఆర్థిక శాఖ మాత్రప్రాయంగా అమోదించినదని ఈ సంస్థకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను త్వరలో ఎంపిక చేయగలరని తెలుస్తున్నది.

ఈ సంస్థ దేశంలోనూ అభివృద్ధి చెందుతుంది. జులై ఒకటవ తేదీ నుంచి ప్రారంభం కానున్న తొలిదశలో అటలకు పనికిపచ్చే వస్తువులు, ప్లాస్టిక్, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులకు సంబంధించిన సమస్యలను పరిశీలిస్తుంది.

ఈ సంస్థ విదేశ కార్యాలయాలు ఫ్రాంక్ ఫర్టులోను, న్యూయార్క్‌లోను వుంటాయి.

మరికొన్ని పంచాయతీ ఎన్నికలు నిలుపుదల

హైకోర్టు డివిజన్ బెంచి ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, మే 23— జరిపి చిన్నప్పరెడ్డి, జస్టిస్ శ్రీరాములతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచి ఈ క్రింద పేర్కొన్న గ్రామ పంచాయతీల ఎన్నికల నిలుపుదలకు ఉత్తర్వు జారీచేసింది.

కేటిదొడ్డి, కోలమెన్ను, మారేపు మాక, బొద్దపాడు, షెరికల్లపాడి (కృష్ణా జిల్లా) చాపకలగూడెం, పల్లాపురం, చాలెపు ఎడుగుపల్లి, వెంకటాపురాలెం (ఖమ్మం జిల్లా) తుమ్మెళ్ళ (గుంటూరు జిల్లా).

రిట్ పిటిషనర్ల తరపు న్యాయవాది నాదెండ్ల భాస్కరరావు హాజరైనారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిమాణం, ఉత్పత్తి శక్తి

కేంద్ర నిపుణుల బృందం పర్యటన తరువాతనే నిర్ణయం జరగగలదట

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, మే 26—

విశాఖపట్నంలో నిర్మించ తలపెట్టిన ఉక్కు ఫ్యాక్టరీ పరిమాణం, దాని ఉత్పత్తిశక్తి విషయం ఢిల్లీనుంచి నిపుణుల బృందం వచ్చేనెలలో విశాఖపట్నం సందర్శించిన తరువాతనే నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

ఈలోగా, కేంద్ర ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ వచ్చే జూన్ రెండవ తేదీన హైదరాబాద్ వస్తున్నారు. ఆయన హైదరాబాద్‌లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి తీసుకోవలసిన చర్యలను గురించి రాష్ట్ర అధికారులతో చర్చిస్తారు.

ఆలస్యం లేకుండా ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో తరువాత చర్యలు తీసుకోవలసిందిని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు నటు తెలుస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి ఈ విషయం గురించి ప్రధాని మంత్రితో చర్చిస్తారనుకుంటున్నారు.

1965 లో భారతదేశం వచ్చిన అంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం సంవత్సరానికి అంతిమంగా 40 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తిగల ఉక్కు ఫ్యాక్టరీని ఓడరేవు కేంద్రమైన విశాఖపట్నంలో నెలకొల్పాలని సిఫారసు చేసిన విషయం పాఠకులకు విదితమే.

కాని కేంద్ర ప్రభుత్వం దక్షిణాదిలో మూడు ఉక్కు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడానికి నిర్ణయించి, అందుకోసం 110 కోట్ల రూపాయలు కేటాయించింది. అందువల్ల విశాఖపట్నంలో నిర్మించ తలపెట్టిన ఉక్కు ఫ్యాక్టరీ, విదేశీ నిపుణుల బృందం సిఫారసు చేసిన పద్ధతిలో ఉండేది, లేనిది తెలియలేదు.

విశాఖపట్నం సందర్శించిపచ్చిన ప్రముఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు నేడు ఇక్కడి పత్రికలవారితో మాట్లాడారు. ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సౌకర్యాలు కలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియజేశారు. శ్రీ రాజు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతోకలసి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించ తలపెట్టిన విశాఖపట్నం పరిసర గ్రామాలను కూడా సందర్శించారు.

ఉక్కు ఫ్యాక్టరీ, ప్రాజెక్టు నివేదిక నిపుణుల బృందం తయారుచేయవలసి ఉందని, నిర్మాణ కార్యక్రమానికి అది ప్రాతిపదికగా ఉంటుందని శ్రీ రాజు చెప్పారు.

ఉక్కుఫ్యాక్టరీకి, ఇతర పరిశ్రమలకు మంచి నీటి సప్లయి విషయం గురించి చెబుతూ, సుమారు 15 నుంచి 20 కోట్ల రూపాయలు వ్యయంతోనైనా గోదావరి నీటి సమస్యను పరిష్కారానికి ప్రాధాన్యమివ్వడం మరి ఒక పథకం లేదని శ్రీ రాజు చెప్పారు.

స్టాండర్డ్ మోటార్స్ ఫ్యాక్టరీ

నిర్వహణకు తమిళనాడు ప్రభుత్వం సంకల్పం

మద్రాసు, మే 26— స్టాండర్డ్ మోటార్ ఫ్యాక్టరీని ప్రభుత్వం తీసుకోవాలని ప్రకటించినట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడిక్కడ చెప్పారు.

1700 మంది కార్మికులు పనిచేస్తున్న ఈ ఫ్యాక్టరీని వచ్చేవారంలోపే ప్రారంభించే విషయమై కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతిస్తున్నదని ఆయన పత్రికలవారితో చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధి, కార్మిక సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆసక్తి వున్నదనీ, ఈ ఫ్యాక్టరీ పని చేసేటట్టు చూడాలని ప్రభుత్వం అభిలషిస్తున్నట్టు శ్రీ కరుణానిధి చెప్పారు.

వ్యవసాయదారులకు పశుపతి సౌకర్యాలు

వాణిజ్య బ్యాంకులకు శ్రీ డి. ఆర్. గాడిల్ విజ్ఞప్తి

చిక్కబల్లాపూర్, మే 26— వాణిజ్య బ్యాంకులు గ్రామీణ పర్యటకి, వ్యవసాయదారులకు ముఖ్యత్వంలో ఎక్కువ శ్రద్ధ చూపాలని పాలింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఆర్. గాడిల్ విజ్ఞప్తి చేశారు.

భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయదారులది ప్రముఖ స్థానమని, అందువల్ల వారికి అవసరమైన సౌకర్యాలు ఇతోధికంగా అర్పించాలని ఆయన సూచించారు.

వ్యవసాయదారులకు ఆర్థిక సహాయం చేయడంలో సహకార బ్యాంకులకు వాణిజ్య బ్యాంకులు తోడ్పడుతున్నందుకు డాక్టర్ గాడిల్ హర్షం వెలిబుచ్చారు.

కేరళలో వర్షఋతువు ప్రారంభం

తిరువనంతపురం, మే 26— నైరుతి ఋతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. వచ్చే రెండు రోజులలో మైసూరు రాష్ట్రానికి ప్రాంతాలకు వ్యాపించవచ్చు.

వచ్చే 48 గంటలలో ఈ ప్రాంతంలోని కేరళ, అండమాన్ దీవులన్నీ, తమిళనాడు వర్షాలు మొదలవుతాయని ఇక్కడి వాతావరణ కేంద్రం ఎక్కడ

లోక్‌సభ వర్షకాలం

న్యూఢిల్లీ, మే 26— సమావేశం జులై 17 వ తేదీన కాలానికి నడిక్కడ అ[illegible] టింపాలు

ఈ సమావేశం జూలై వరకు జరగవచ్చు.

లోకంతీరు

"సకలీ మండుల అమ్మవారికి స్వస్తి చెప్పమంటున్నారేమిటి మంత్రిగారు".

"అంతే మరి. దొంగని దొంగతనం చెయ్యవద్దని బతిమాలుకున్నట్టు".

పారిశ్రామిక శాంతికి భంగకరంగా కార్మిక మంత్రి జోక్యం

శ్రీ రాజబహదూర్ గౌడ్ విమర్శ

హైదరాబాద్, మే 26 రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి ముఖ్యతత్వంతో ఆ సమ్మెలు వ్యవహారాలలో అనవసరంగా జోక్యం కలుగచేసుకుంటున్నారని. ఆయన ఈ ప్రవర్తన మానుకొనకపోతే, హైదరాబాదులో [illegible] త్రులన్నింటిలో ఎలా స్తంభిస్తాయో ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రాజబహదూర్ హెచ్చరించారు.

నిన్న సాయంత్రం పత్రికా విలేకరుల సమావేశంలో డాక్టర్ గౌడ్ ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి ముఖ్యతత్వంతో కూడిన జోక్యంవలన రాష్ట్రంలోని ట్రేడ్ యూనియన్ల పరిస్థితి అధ్వాన్నమవుతోందని అన్నారు.

మంత్రి విధి నిర్వహణలో తనముద్రను బలవంతం చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఇందువలన పరిపాలనా యంత్రాంగం ఎగిరిపోయిన కొకలా తయారైందని ఆయన అన్నారు.

కార్మిక శాఖమంత్రి జోక్యానికి ప్రత్యక్ష సాక్ష్యాలను చూపిస్తూ సనత్‌నగర్‌లోని బిడ్ [illegible] అస్సంతి స్థూరింపెంటెండెంట్ [illegible] వరెడ్డి చెప్పినందువలన ఒక జూనియర్ చౌకీదారీను ప్రమోట్ చేశారని. ఆయన పత్రికా అధికారులకు, కార్మికులకు మధ్యవున్న ఒప్పందాలు [illegible] ధారపడ చేయలేదని ఆయన అన్నారు.

ఈనెల 18 వ తేదీనుంచి పనత్‌నగర్ అసెంబ్లీలో [illegible] కార్మికులు ఇందుకోసం సమ్మె చేస్తున్నారని, అనంతగిరి [illegible] యంగా రామచంద్రరెడ్డి పేరు మీద్దులో [illegible] కార్మికుల సమ్మె సందర్భం [illegible] మంత్రి [illegible] అనవసర జోక్యంవలన [illegible] రన్యాయాలు జరుగుతున్నాయని [illegible] వెల్లడించారు.

"సమితి అభ్యర్థిని బలపరచండి"

ఖైరతాబాద్ ఓటర్లకు శ్రీ వెంకటస్వామి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, మే 26— తెలంగాణా ప్రజా సమితి అభ్యర్థి శ్రీ నాగం కృష్ణమను ఎన్నుకొనవలసిందిగా ఖైరతాబాద్ ఓటర్లకు పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. వెంకటస్వామి నేడు విజ్ఞప్తి చేశారు.

ఆయన నేడు ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణా పోరాటం ప్రస్తుతం క్లిష్టమైన దశకు చేరినదని. ఈ సందర్భంలో అసెంబ్లీకి ఉప ఎన్నిక జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో పారిశ్రామిక కార్మికులు గడిసెల సంఘాలు శ్రీ నాగంకృష్ణకు ఓటు వేయవలసిందిగా ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

"ఇందిర ప్రభుత్వం మూట్లాళ్ళ ముప్పటే"

కొత్త కాంగ్రెసు ఎక్కువ కాలం అధికారం నిలుపుకొనలేదని ఆచార్య రంగా ప్రకటన

మద్రాసు, మే 26—

కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం "మూట్లాళ్ళ ముప్పటే" కాగలదని స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా అన్నారు.

అంతగా కానంటే అది శాశ్వతమైన ప్రభుత్వమో లేదా అస్థిర ప్రభుత్వమో అవుతుందికాని, ఎక్కువకాలం మాత్రం వుండబోదని ఇక్కడ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన విలేకరులకు చెప్పారు.

"కొంతమంది నాయకులను కాపాడలేనివారు మత సామరస్యం గురించి మాట్లాడి ప్రమోజనం లేదు. మతసామరస్యం సాధించాలంటే ప్రజలందరం పూర్తిగా వున్న జాతీయ నాయకత్వం అవసరం." అని ఆయన అన్నారు.

కోలాచల్ నియోజకవర్గం నుంచి తమిళనాడు అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి ఓడిపోయిన అంశంపైకి ఆయన దృష్టి మళ్ళించగా ఒక ఉపఎన్నికలో సంభవించిన విజయానికి కాని, ఓటమికి కాని పెద్ద ప్రాముఖ్యం వుండబోదని శ్రీ రంగా అన్నారు.

"ఆయనే ఒకటి నిజం. ఇది ఇతరిత్రా, న్యూఢిల్లీ, మే 26— ప్రభుత్వం విజయం మాత్రంకాదు" అని సమావేశం జులై 17 వ ఆయన పేర్కొన్నారు. కాలానికి నడిక్కడ అ[illegible]

ఢిల్లీనుంచి తిరువతి వెళ్ళుతూ ఇక్కడికి వచ్చిన శ్రీ రంగా శ్రీ రాజాగోపాలాచారితో చర్చలు జరుపుతారు.

1970 మే 27 బుధవారం
శ్రీ సాధారణనామ సంవత్సర వైశాఖ బ॥ సప్తమి
పంచమి: రా॥ 7-32 దనిష్ట: రా॥ 8-04
వర్జ్యం: రా॥ 2-50 నుంచి రా॥ 4-1[illegible] వరకు

1970 మే 28 గురువారం
శ్రీ సాధారణనామ సంవత్సర వైశాఖ బ॥ అష్టమి
అష్టమి: సా॥ 5-05 శతభిషం: సా॥ 2-24
వర్జ్యం: రా॥ 12-23 నుంచి 1-5[illegible] వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

నిరుద్యోగ సమస్య

చతుర్థ ప్రణాళిక ప్రారంభమయ్యే నాటికి దేశంలో నిరుద్యోగం విస్తృతి ఎంత? ప్రణాళికాకాలంలో అది మరెంతగా పెరగబోతున్నది? ప్రణాళికా ఫలితంగా కొత్తగా ఎన్ని ఉద్యోగాలు లభించనున్నాయి? నిరుద్యోగం ఏ మేరకు తగ్గనున్నది?

ఈ ప్రశ్నలకు ఇటీవల పార్లమెంటుకు సమర్పించబడిన చతుర్థ ప్రణాళిక తుది డాక్యుమెంట్ సమాధానం లిఖితంగా దాటవేసింది. సాధారణంగా ప్రణాళిక ప్రారంభంలోవున్న నిరుద్యోగ విస్తృతిని, కొత్త ఉద్యోగాల సంఖ్యను, అప్పటికి మిగలనున్న నిరుద్యోగ విస్తృతిని సూచించడం ప్రతి ప్రణాళిక డాక్యుమెంట్ లోనూ అనువాయితీగా వస్తున్నది. ఈ ఆనువాయితీని ప్లానింగ్ కమిషన్ ఈ సారి పాటించలేకపోయింది. చతుర్థప్రణాళిక డాక్యుమెంట్‌లో పై ప్రశ్నలకు సమాధానాలు దొరకవు.

దీనికి కారణాన్ని కూడా ప్రణాళికా కర్తలు వివరించారు: జనాభా లెక్కల శేఖరణాంతర్భాగ నేషనల్ శాంపిల్ సర్వే, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి మొదలైన వాటి ద్వారా లభిస్తున్న నిరుద్యోగపు లెక్కలలో పొంతన లేదు. ఒకటి ఒక అంచనా ఇస్తే, మరొకటి మరొక అంచనా ఇస్తున్నది. ఈ గందరగోళం నివారణకు ప్లానింగ్ కమిషన్ 1968 ఆగస్టులో ఒక నిపుణుల కమిటీని నియమించింది.

ఆ కమిటీ తయారుచేసి సమర్పించిన నివేదిక మరింత గందరగోళాన్ని సృష్టించింది. ఇప్పటివరకు నిరుద్యోగం గురించి వేసిన అంచనాలన్నీ తప్పేనని కమిటీ తేల్చింది. అంచనాలు వేయడానికి ఉపయోగించిన పద్ధతులు కూడా తప్పేనట.

అసలు దేశంలో కార్మిక బలం ఎంత, ఉద్యోగాలు ఎన్ని, నిరుద్యోగం ఎంత-మొదలైన పాటిని అచ్చితంగా లెక్కవేయడం మన దేశపు సాంఘిక – ఆర్థిక పరిస్థితిలో సాధ్యం కాదని కూడా కమిటీ అభిప్రాయపడింది. కొందరు తమ కుటుంబాలకు సంబంధించిన గృహ పరిశ్రమలలో జీతాలు లేకుండా పని చేస్తారు, లేదా తమ పొలాలలో పని చేస్తారు. పని లేకప్పుడు వీళ్లు పోతారు. ఇతరమైన పనులకు వీరు పోరు. వారిని ఉద్యోగం కలవారని జమకట్టాలా? నిరుద్యోగులుగా జమకట్టాలా? ఇలా జమకట్టినా తప్పేనని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది.

ఇదే విధంగా ప్రణాళికా పథకాల ఫలితంగా కొత్తగా లభించే ఉద్యోగాలను అచ్చితంగా అంచనా వేయడం కూడా సాధ్యం కాదని కమిటీ తేల్చింది. ఇందుకు ఇప్పటివరకు అనుసరించిన పద్ధతులు లోపభూయిష్టంగా వున్నందున వాటిని విడనాడాలని అది సూచించింది. ఈ గందరగోళం కారణంగానే ప్లానింగ్ కమిషన్ చతుర్థ ప్రణాళిక తుది డాక్యుమెంట్‌లో ఉద్యోగకల్పన, నిరుద్యోగవిస్తృతి గురించి ఎట్టి అంచనాలు ఇవ్వడానికి సాహసించలేకపోయింది.

అయితే, దేశంలో నిరుద్యోగం ఏ మేరకు వుందో, ఇప్పటివరకు ప్రణాళికలవల్ల కొత్తగా ఎవరెవరికి జీవనోపాధి లభించిందో, సూత్ర ప్రణాళికలో అందరికి లభించనున్నదో తెలుసుకోవడం ప్రణాళిక పనితీరుగ్రహించడం కష్టం; ప్రణాళికల ప్రయోజనం సాధ్యమైనంత ఎక్కువమందికి సంతృప్తిని సాధించడం, నిరుద్యోగాన్ని సాధ్యమైనంత తగ్గించడం, ప్రమాదాన్ని తగ్గించడం, కొరగా విస్తృతి తెలియకుండా ఆ సమస్యను పరిష్కరించడం?

పంచవర్ష ప్రణాళికలపైన మూడు దశాబ్దాలు గడచిన తర్వాత దేశంలోని అసలు అవసరాలు తీర్చడానికిగాను, అసలు అంటే ఏమిటో నిర్వచించడానికి ప్లానింగ్ కమిషన్‌కు ఒక పద్ధతి దొరకక పోవడం గానే వుంది. ప్లానింగ్ కమిషన్ సభ్యులందరు ఆర్థిక, గణాంకశాస్త్రాలలో ఘటికులై వుంటారని, కనీసం ఘటికులై వుండాలని ప్రజలు ఆశిస్తారు. అటువంటి ప్లానింగ్ కమిషన్ నిరుద్యోగాన్ని గురించిన అంచనాలను తయారు చేయలేక పోయిందంటే శోచనీయమే.

అయితే, ఇంతకు ముందు మేము పేర్కొన్నట్టు నిరుద్యోగ నివారణ ప్రణాళికా లక్ష్యాలలో ముఖ్యమైనది కనుక నిరుద్యోగం గురించిన లెక్కలు అత్యవసరం. కనుకనే, ఆ లెక్కలను తయారుచేయడానికి, నిరుద్యోగ నివారణకు తగు సూచనలు చేయడానికి ప్రభుత్వం త్వరలో ఒక నిపుణుల కమిటీని నియమించనున్నట్టు కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రకటించారు. ఈ పని ఇది వరకే నియమించిన నిపుణుల కమిటీ ఎందుకు చేయలేకపోయిందో తెలియదు. నిరుద్యోగపు అంచనాలకు అనుసరిస్తున్న పద్ధతులు తప్పు అని నిర్ధారణ చేసిన కమిటీ ఎట్టి పద్ధతులు సరియైనవో సూచించలేకపోయిందా? ఇంతకూ ఆ కమిటీ నివేదిక ఇంకా తుది రూపానికి రాలేదట. ఆ కమిటీ తుది నివేదికను సమర్పించకుండానే మరొక కమిటి వేయడంవల్ల ప్రయోజనం వుంటుందా? ఈ కొత్త కమిటీ అయినా, సరియైన పద్ధతులను సూచించడంలో విజయవంతం కాగలదా?

నిరుద్యోగం నానాటికి పెరిగిపోతున్నది. ఈ కారణంగా దేశంలో అశాంతి, అసంతృప్తి, నిస్పృహ పెరిగిపోతున్నాయి. ఇది తీవ్ర పరిణామాలకు దారితీయగల ప్రమాదం వున్నది. కనుక, దీన్ని కేవలం నిపుణులకు సంబంధించిన సమస్యగా కాక, దేశ భవిష్యత్తుకు, ముఖ్యంగా ప్రజాస్వామ్య భవిష్యత్తుకు సంబంధించిన సమస్యగా పరిగణించి సత్వర పరిష్కార మార్గాలను అన్వేషించాలి. సమస్యను మరికొంత కాలంపాటు వాయిదా వేయడానికి కాక, సమస్యను పరిష్కరించడం కోసం కమిటీని నియమించాలి

జూన్ ఆరవ తేదీన నిరసన దినం

పాక్ జర్నలిస్టుల నిర్ణయం

న్యూఢిల్లీ, మే 26— పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించివేసి, జర్నలిస్టులను తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు గురిచేస్తున్న ప్రభుత్వ ఏకపక్ష నిరసన సూచకంగా పాకిస్తాన్‌లోని జర్నలిస్టులు జూన్ ఆరవతేదీన నిరసన దినం జరపాలని నిర్ణయించారు.

పాకిస్తాన్ కేంద్ర జర్నలిస్టుల యూనియన్ ఫెడరల్ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారు.

ప్రజా వ్యతిరేక రాజకీయ పత్రికల అత్యాచారాలనుంచి పత్రికలను కాపాడడానికి కృషి చేయవలసిందిగా కార్యవర్గం రాజకీయ వాదులకు, ట్రేడ్ యూనియన్లకు, విద్యార్థులు, రచయితలు, న్యాయవాదులకు విజ్ఞప్తి చేసింది.

పాక్ – నేపాల్ సాంస్కృతిక ఒప్పందం

ఖట్మండూ, మే 26— పాకిస్తాన్, నేపాల్ దేశాలమధ్య నేడొక సాంస్కృతిక ఒప్పందం కుదిరింది.

(6 వ కాలం తరువాయి)

"స్వరాజ్య" పత్రికయేనని శ్రీ కృపానిధి అంటూ వుండేవారు.

న్యాయవాది వృత్తిని వదిలి అయన జర్నలిజాన్ని చేబట్టారు, అనాటి పత్రికా రచయితలు పెక్కుమందివలె ఆయన స్వాతంత్ర్యోద్యమంలో కూడా పాల్గొని జైలుకు వెళ్ళారు.

మొన్న 20 వ తేదీన మరొక ప్రసిద్ధ తెలుగు పత్రికా సంపాదకుడు శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావు నిర్యాణం చెందగా, ఇంతలోనే మరొక ఆంధ్ర పత్రికా సంపాదకుడు శ్రీ కృపానిధి కాలధర్మం చెందడం దురదృష్టకరం.

—తుర్లపాటి కుటుంబరావు.

నేటి భారత దేశ పరిస్థితుల దృష్ట్యా

నెహ్రూ దృష్టిలో ప్రజాస్వామ్యం

[నేడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆరవ వర్ధంతి సందర్భంగా ప్రజాస్వామిక వ్యవస్థపై ఆయన అభిప్రాయాలను వివరించే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము. ఎడిటర్.]

జవహర్‌లాల్ నెహ్రూ
చిత్రకారుడు: శ్రీ గోలి శంకరరావు.

చట్టం ఎంత గౌరవం ప్రతిపత్తికగానే మన ఆధునిక సమాజం నిర్మింపబడింది. వ్యక్తిస్వాతంత్ర్యాల పరిరక్షణకేమి, శాంతి భద్రతల రక్షణకేమి చట్టాన్ని వాడి తీరవలసిన అవసరం. మన స్వేచ్ఛకు ప్రాతిపదికలను, వ్యక్తిగత బాధ్యతలను తెలుసుకున్నట్లయితే మన ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. ఈ సందర్భంలో నెహ్రూ అభిప్రాయాలను తెలుసుకోవడం అవసరం.

ప్రజాస్వామిక వ్యవస్థను సమర్థిస్తూ 1939 మే 27 వ తేదీన "హరిజన"లో మహాత్మా గాంధి ఇలా వ్రాశారు.

"అన్ని చట్టాలను గౌరవించేవారే ప్రజాస్వామ్యానికి అర్హులు. వ్యక్తి స్వేచ్ఛను నేను గౌరవిస్తాను. కాని, మానవుడు మౌలికంగా సాంఘిక జీవి అనే

డాక్టర్
రామ్‌చంద్రగుప్త

విషయాన్ని మనం మరచిపోకూడదు. సాంఘికాభివృద్ధికి అనుగుణంగా తన అవసరాలను, తన వ్యక్తిత్వాన్ని మలచుకోవడం వల్లనే మానవుడు ఈ స్థితికి రాగలిగాడు. మొత్తం సమాజాభివృద్ధికై మానవుడు తనను తాను మలచుకోంటే అందువల్ల ఏ సమాజంలో అయితే అతడు సభ్యుడుగా వున్నాడో, ఆ సమాజానికి, వ్యక్తికి కూడా ప్రయోజనం.

అధిక సంఖ్యాకులు ఓటుచేసి, అధికారంలోకి వచ్చినంత మాత్రాన ఒక ప్రభుత్వం ప్రజాస్వామిక ప్రభుత్వం కాజాలదు. కేవలం ఒక వార్తికే ఓటు చేయివలసివస్తే, అది ప్రజాస్వామ్యం కాజాలదు. ఒక ప్రభుత్వం ప్రతిపక్షాలను వాక్, సభా, పత్రికా, సంఘ స్వాతంత్ర్యాలను ఏ మేరకు యిస్తున్నదో అన్నదానిపైనే అది ప్రజాస్వామిక ప్రభుత్వం అయినదీ కాదీ తేలిపోతుంది. ఒక పార్టీ తనకు వెలుపల ప్రత్యర్థులను, తనలోని లోపాలను సహించకపోతే, దాన్ని అధిక సంఖ్యాకులు ఎన్నుకున్నప్పటికీ అది ప్రజాస్వామిక ప్రభుత్వం కాజాలదు. ఆ ప్రభుత్వం ప్రజాస్వామిక ప్రభుత్వం కావాలంటే అది ఇతరుల అభిప్రాయాలను మన్నించాలి. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించడం తెలుసుకోవాలి. కాగా, ప్రజాస్వామ్యమంటే ఓరిమి క్రమశిక్షణ, పరస్పర గౌరవం.

ప్రజాస్వామ్యంలో హింసద్వారా కాక, పరస్పర చర్చలద్వారా సమస్యలు పరిష్కృతం కావాలి. స్వాతంత్ర్యానంతరం మనం భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఎన్నుకున్నాం. నెహ్రూ నాయకత్వం కింద ప్రజాస్వామ్యాన్ని మన వ్యవస్థగా ఎన్నుకున్నాం. మన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వాలను మన ఆదర్శాలుగా నిర్ణయించుకున్నాం.

"ప్రజాస్వామ్యమంటే స్వేచ్ఛ అంతేకాదు – క్రమశిక్షణ కూడా. కాబట్టి, మనప్రజలలో స్వేచ్ఛను, క్రమశిక్షణను మనం ప్రబోధించాలని ఒకనారి అయన వ్రాశారు.

శ్రీ నెహ్రూకు ప్రజాస్వామ్యం ప్రాణప్రదం. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఆయన సమర్థించాడు కాని, అదే సమయంలో వ్యక్తి స్వాతంత్ర్యంతోపాటు క్రమశిక్షణ కూడా అవసరమని ఆయన చెప్పారు. ప్రజాస్వామిక వ్యవస్థ తన ప్రజలలో స్వేచ్ఛ భావాన్ని, క్రమశిక్షణను కూడా పెంపొందించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

కొందరు ప్రజలు, ముఖ్యంగా యువకులకు వేడి రక్తంలో తిరుగుబాటు చేయడానికి ఉవ్విళ్లూరుతారు. వారు చట్టాన్ని ధిక్కరించడానికి కూడా సిద్ధమౌతారు. ఈ పోకడలు మానసిక శాస్త్ర రీత్యా సరయినవేనని, సహజమైనవేనని శ్రీ నెహ్రూ అభిప్రాయం. అభివృద్ధి చెందే దశలో ఇది అవసరమే. కాని, వీటితోపాటు వారిలో బాధ్యతలు కూడా పెరగాలి. ఈ తిరుగుబాటుతత్వం ముందు, బాధ్యతాదృక్పథం తర్వాత రావడం ప్రకృతిసిద్ధం. ప్రజలపై క్రమశిక్షణను రుదించరాదని, దాన్ని వారు స్వయంగా అలవరచుకోవాలని నెహ్రూ అభిప్రాయం. ప్రజాస్వామిక భావనంటే స్వయం క్రమశిక్షణా భావమని ఆయన ఉద్దేశం.

స్వయం శిక్షణ

ప్రతి సంస్థలో వున్నవారికి స్వయం శిక్షణ స్వయం క్రమశిక్షణ అవసరమైనప్పటికీ, ప్రజాస్వామిక వ్యవస్థలోని వ్యక్తులకు అది చాలా అవసరం. ఈ దృష్టి నుంచే శ్రీ నెహ్రూ ప్రజాస్వామిక వ్యవస్థలో వ్యక్తులను, వారి విధులను గురించి నిర్వచించారు. ప్రజాస్వామిక వ్యవస్థ అంటే ఏదో ఒక రాజకీయ వ్యవస్థకాదు. ప్రజాస్వామిక ఆదర్శాలను సాధించడానికి రాజకీయ వ్యవస్థ ఒక సాధనం మాత్రమే. ప్రజాస్వామ్యమంటే కేవలం అర్థికాభివృద్ధి కూడా కాదు. ఇవన్నీ ప్రజాస్వామ్యానికి అవసరమేకాని, వాటినే ప్రజాస్వామ్యమని పిలవకూడదు. నెహ్రూ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యానికి పునాది ప్రజానామాన్యంలో వుండాలి; వారి విద్యలో వుండాలి; వారి జీవిత విధానంలో వుండాలి; వారి ఆలోచన, ప్రవర్తనలో వుండాలి. అది నైతిక ప్రమాణాలు, విలువలకు సంబంధించిన పథకం. ఒక మనిషి ప్రజాస్వామికవాది అవునా కాదా తెల్పడానికి అతను వ్యక్తిగా, లేదా సామూహికంగా ఎలా ప్రవర్తిస్తాడు, ఆలోచిస్తాడన్నది ముఖ్యం.

రాజకీయ సమస్యలకు ప్రజాస్వామిక పరిష్కార మార్గాలని, ప్రజాస్వామికేతర పరిష్కార మార్గాలని రెండు పరిష్కారమార్గాలు వున్నాయని శ్రీ నెహ్రూ అభిప్రాయం.

అక్కున్నతమైన సాంఘిక, ఆధ్యాత్మిక నాగరకత్వంలో ఇండియా గతాన్ని, ప్రజాస్వామిక దేశంగా దాని భవిష్యత్తును శ్రీ నెహ్రూ అర్థం చేసుకున్నారు. వ్యక్తుల మధ్య వుండే విభేదాలను ఆయన అర్థం చేసుకున్నారు. ఆ విభేదాలను వారు పరస్పరం అర్థం చేసుకుని, గౌరవించకపోతే మన దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ కూలిపోగలదని ఆయన గ్రహించారు. తన నాయకత్వంపట్ల ప్రజలకు విశ్వాసాన్ని పెంపొందుకొనడం ఆయనకు తెలుసు. సాంఘికాభివృద్ధికి వ్యక్తి కృషిచేయాలని, వ్యక్తి వికాసానికి సమాజం పాటుపడాలని ఆయన ఉద్దేశం.

స్వయం శిక్షణ

ప్రతి సంస్థలో వున్నవారికి స్వయం శిక్షణ స్వయం క్రమశిక్షణ అవసరమైనప్పటికీ, ప్రజాస్వామిక వ్యవస్థలోని వ్యక్తులకు అది చాలా అవసరం. ఈ దృష్టి నుంచే శ్రీ నెహ్రూ ప్రజాస్వామిక వ్యవస్థలో వ్యక్తులను, వారి విధులను గురించి నిర్వచించారు. ప్రజాస్వామిక వ్యవస్థ అంటే ఏదో ఒక రాజకీయ వ్యవస్థకాదు. ప్రజాస్వామిక ఆదర్శాలను సాధించడానికి రాజకీయ వ్యవస్థ ఒక సాధనం మాత్రమే. ప్రజాస్వామ్యమంటే కేవలం అర్థికాభివృద్ధి కూడా కాదు. ఇవన్నీ ప్రజాస్వామ్యానికి అవసరమేకాని, వాటినే ప్రజాస్వామ్యమని పిలవకూడదు. నెహ్రూ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యానికి పునాది ప్రజానామాన్యంలో వుండాలి; వారి విద్యలో వుండాలి; వారి జీవిత విధానంలో వుండాలి; వారి ఆలోచన, ప్రవర్తనలో వుండాలి. అది నైతిక ప్రమాణాలు, విలువలకు సంబంధించిన పథకం. ఒక మనిషి ప్రజాస్వామికవాది అవునా కాదా తెల్పడానికి అతను వ్యక్తిగా, లేదా సామూహికంగా ఎలా ప్రవర్తిస్తాడు, ఆలోచిస్తాడన్నది ముఖ్యం.

రాజకీయ సమస్యలకు ప్రజాస్వామిక పరిష్కార మార్గాలని, ప్రజాస్వామికేతర పరిష్కార మార్గాలని రెండు పరిష్కారమార్గాలు వున్నాయని శ్రీ నెహ్రూ అభిప్రాయం.

కాని, ఇందుకు హింసాత్మకమైన పద్ధతులను అవలంబించేవారికి ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేదని శ్రీ నెహ్రూ అన్నారు. "మనం శాంతియుత పరిష్కారాలను విడనాడితే, ముందుగా నష్టపడేది ప్రజాస్వామ్యం. ఆ తర్వాత అభివృద్ధి" అని ఆయన హెచ్చరించారు. జాతి స్వయంక్రమశిక్షణ ద్వారానే దేశం అభివృద్ధి చెందగలదన్నదే నెహ్రూ మన కిచ్చిన సందేశం.

వార్తలలోని వ్యక్తి

శ్రీ కమలాపతి త్రిపాఠి

యు. పి. ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌తో తనకు విభేదాలు లేవని అక్కడి కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠి అనడానికి రాజకీయ ప్రాముఖ్యం లేకపోలేదు. ఎందువల్లనంటే, యు. పి. లో తాను ఎప్పుడూ ముఖ్యమంత్రి కాకపోయినా, ఎవరైనా ముఖ్యమంత్రి కావాలంటాను, అయినవారు "మూడో" కావాలంటాను శ్రీ త్రిపాఠిది కీలకమైన వాక్యే వెనుక మద్రాసులో కామరాజ్ నిర్వహించిన "కింగ్ మేకర్" వాక్యనే ఇప్పుడు యు. పి. లో శ్రీ త్రిపాఠి నిర్వహిస్తున్నారు.

శ్రీ త్రిపాఠి మొదటినుంచి యు. పి. రాజకీయ రంగంలో శ్రీ నెహ్రూ అనుకూల వర్గంలోనే వుంటూ వచ్చారు. అందువల్లనే ఆయన ఇప్పుడు నెహ్రూ మనుమరాలైన వర్గంలో పూర్వరంగంలో ఆశ్చర్యంలేదు.

శ్రీ త్రిపాఠి మొదటినుంచి శ్రీ సి. బి. గుప్తాను వ్యతిరేకి. శ్రీ చరణ్‌సింగ్‌తో కలసి ఆయన శ్రీ గుప్తాను ప్రతిపక్షిస్తూ వచ్చారు. అందువల్ల చరణ్‌సింగ్, త్రిపాఠిల మధ్య సమైక్య వుండిదంలో ఆశ్చర్యంలేదు. రాజకీయంగా ఇద్దరి అభిప్రాయాలలో సామ్యం వుంది.

శ్రీ గుప్తాను రాష్ట్ర రాజకీయాలనుంచి పారదోలగించాలని శ్రీ త్రిపాఠి గత ఏడు సంవత్సరాలుగా కృషిచేస్తున్నారు. కాని, మొన్నటివరకు శ్రీ గుప్తా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి జనరల్ ఎన్నికలలో తన వరాసికే హెచ్చు సీట్లు సంపాదించుకో గలుగుకున్నాడు. తత్ఫలితంగా ప్రతి ఎన్నికలలోను శ్రీ గుప్తాదే పైచెయ్యి అవుతూ వచ్చింది.

కిందటి సంవత్సరం యు.పి.లో మధ్యంతరపు ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఈ చిరకాల రాజకీయ బద్ధ శత్రువులిద్దరి ఒకే మంటలో నీళ్లు త్రాగించింది– శ్రీ గుప్తా ముఖ్యమంత్రి, శ్రీ త్రిపాఠి ఉపముఖ్యమంత్రి.

కాని, రాష్ట్రపతి ఎన్నికలలో ఈ "సర్కస్" భగ్నమై సదు ఇద్దరు చెరొక అభ్యర్థికి వరు చేరారు. ఇక కాంగ్రెసు రెండుగా చీలిపోయేసరికి ఎవరి దారి వారిదే అయింది– గుప్తా పాత కాంగ్రెసులోకి త్రిపాఠి కొత్త కాంగ్రెసులోకి వచ్చారు.

శ్రీ త్రిపాఠి వారణాసికి చెందిన ఒక సనాతన పండిత కుటుంబానికి చెందినవారు. విశ్వనాథ దేవాలయ ట్రస్టీలు వీరి పూర్వీకులేనట. డాక్టర్ భగవాన్‌దాస్, ఆచార్య నరేంద్రదేవ్, డాక్టర్ సంపూర్ణానంద్ వంటి వారి వద్ద శిక్షణ పొందిన శ్రీ త్రిపాఠిలో పాత సోషలిస్టు భావాలు వున్నాయి. ఆశ్చర్యమేమరి— అలాటి సనాతన కుటుంబంలో జన్మించి, అలాంటి వాతావరణంలో పెరిగిన వ్యక్తికి అధునిక భావాలు వుండడం!

—టి.

జనవాక్యం

విజయవాడలో నాటకశాల నిర్మాణం

విజయవాడలో వివిధ నామాలలో, వివిధ రూపాలలో, వినుతికెక్కింది. ఆంధ్రరాష్ట్రానికి ఇది నడిబొడ్డు పట్టణానికి ఎన్నో మంచిపనులా లున్నప్పటికి, కొన్ని అవలక్షణాలుకూడా లేకపోలేదు. విజయవాడలో పిల్లలున్నారు, ప్రాజ్ఞులున్నారు, పండితులున్నారు, గాయకులు, నాయకులు ఎందరో వున్నారు. కొడికి పడగలెత్తిన పదేపదులున్నారు, దాతలున్నారు. "స్వచ్ఛంద సేవ" చేయగల సమర్థయులు, కార్యకర్తలు, త్యాగధనులు ఎందరో వున్నారు. అయినా, అపురూపమైన నాటకశాల నిర్మాణం గురించి ఏ ఒక్కరూ తగినంతశ్రద్ధ తీసుకొనడంలేదు. పదివేలమంది ప్రేక్షకులకు ఒక ఉత్తమ నాటకం ప్రదర్శించడానికి తగిన ప్రదర్శనశాల ఇక్కడ కువైంది.

సగంవరకు నిర్మాణమైన "తుమ్మలపల్లివారి మునిసిపల్ ఆడిటోరియం" మొండి గోడలతో నిలిచిపోయింది. ఇక్కడ నాటకశాల నిర్మాణం అవశ్యకతను గురించి "ఆంధ్ర నాటక కళాపరిషత్" వారు "ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడెమి" వారు, పరిషత్తులవారు అనేక పర్యాయములు వివరించి అంతటితోనే సరిపుచ్చారు.

అయితే, చిన్న ఆనాయోతిలా ఇటీవల ఒకసంఘటన జరిగినది. విజయవాడ ఫిరవాలక సంఘంవారు 'ఎద్దుశ్రీ', 'నటరత్న' సందిమూరి శారదకామారావుగారికి వారసన్మానం జరిపారు. ఆ సందర్భంలో రామారావుగారు ప్రసంగిస్తూ "ఎట్టణం మధ్యన మొండి గోడలతో, పైకప్పులేని నానోచు కోని "తుమ్మలపల్లివారి మునిసిపల్ ఆడిటోరియం"ను నాను చూచానని, దాని దుస్థితికి నాను చింతించానని అన్నారు. అంతేగాక, "ఆ ఆడిటోరియం నిర్మాణానికి ఎవ్వరుప్రయత్నించినాసరే, విజయవాడ పౌరులుగా ఒకకాకొడుకుగతన సహాయ సహకారాలు ఎప్పుడూ వుంటాయని" నొక్కివక్కాణించారు. అదే సమయంలో కొందరుపౌరులు అతిగతి లేకుండా పడివున్న "తుమ్మలపల్లి వారి ఆడిటోరియం"ను అధునాతన రీతులలో ఉత్తమ నాటకశాలగా తీర్చి దిద్దనుని శ్రీ రామారావుగారికి వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నారు. ఆ నాడు నిండుసభలో ఆయన చేసిన వాగ్దానం కార్యరూపం పొందుటయంటి పౌరులు, పౌరాణిక కళాకారులు, నాటక సమాజాలవారు ఆశతో ఎదురు చూస్తున్నారు.

సలాది కనకారావు,
ప్రెసిడెంటు, శ్రీనివాస కళామికేతన్,
విజయవాడ–2.

"ఒరిస్సా మంత్రివర్గంనుంచి విడివడతామన్న వార్త"

సరైనదికాదని జనకాంగ్రెస్ నాయకుని ప్రకటన

భువనేశ్వర్, మే 26 ఒరిస్సాలోని స్వతంత్ర పార్టీ నాయకత్వాన వున్న ప్రస్తుత మిశ్రమ మంత్రివర్గం నుంచి రాష్ట్ర జనకాంగ్రెస్‌పార్టీ బయటకు వచ్చే అవకాశాలున్నాయన్న వార్త "తప్పుత్రోవ పట్టించే"దిగా వుందని ఒరిస్సా ఉప ముఖ్యమంత్రి, జనకాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్ చెప్పారు.

చిన్న కేంద్ర మంత్రి శ్రీ జగన్నాథరావుతో కాసు జరిపిన చర్చల స్వభావాన్ని శ్రీ ప్రధాన్ ఒక ప్రకటనలో వివరించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ విజయకుమార్ పాణి ఇంటికి వెళుతూ మధ్యలో శ్రీ జగన్నాథరావును సందర్శించి వచ్చానని. ఆయన రాజకీయాలను గురించి చర్చించారని శ్రీ ప్రధాన్ అన్నారు.

అందరూ సోషలిజం గురించి మాట్లాడుతున్నారేగాని ఎవరూ సోషలిస్టు మార్గాలను అనుసరించడం లేదని తాను శ్రీ జగన్నాథరావుతో చెప్పినట్టు శ్రీ ప్రధాన్ అన్నారు.

జర్నలిస్టుగా శ్రీ కృపానిధి తొలి అనుభవాలు

మొన్న 74 సంవత్సరాల వయస్సులో మైసూరులో కాలధర్మం చెందిన శ్రీ జి. పి. కృపానిధి ఆంధ్రదేశానికి అఖిల భారత పత్రికారంగంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన పత్రికా సంపాదకులలో ఒకరు.

అయితే, జీవితపు తొలిదశ అందరు పత్రికా రచయితలకువలెనే ఆయనకు కూడా పూలదారిమీదుగా– కంటకావృతంగానే గడిచింది. ముఖ్యంగా ఆనాడు ఆంధ్రకేసరి ప్రకాశంగారు స్థాపించిన "స్వరాజ్య"లో పనిచేసిన పత్రికారచయితల సంగతి చెప్పనక్కరలేదు. చాలా తక్కువ జీతాలు; అవి కూడా రెండేసి, మూడేసి నెలలకు కూడా వచ్చేవికావు. అందువల్ల ఆ పత్రికలో పని చేసే ఎవరికీ అయిదువేళ్లు నోటిలోకి పోయేవికావు.

అలాంటి దానిలో పనిచేసిన జర్నలిస్టులందరికి ఒకరీతిగా ఆత్మ సంతృప్తి వుండేది. ఒక మహత్తర కార్యానికి తాము తోడ్పడుతున్నట్టు భావించేవారు. స్వరాజ్య సంపాదన "స్వరాజ్య లక్ష్యమైనందున, ఆ లక్ష్యసాధనకు తాము తొయకక్షులు దోహదం చేస్తున్నామన్న సంతృప్తి వారికి మిగిలేది. అందువల్ల, మధ్యాహ్నం కడుపునిండని భోజనంచేసి రాత్రి తిరిగి దాని కోసం వెతుక్కోవలసిన పరిస్థితులలో పని చేయవలసినవచ్చినా వారిలో ఉత్సాహమే ఉరకలు వేసేది.

అలాంటివారిలో శ్రీ కృపానిధి ఒకరు. ఆయన శ్రీ కాసు సుబ్బారావుతో కలిసి, ఎన్నోకష్టాలు పడుతూ, చిక్కులను అధిగమిస్తూ "స్వరాజ్య" పత్రికను నడిపారు. ప్రకాశం పంతులుగారేమో రాజకీయ పర్యటనలలో వుండేవారు. ఆయన తన పర్యటనలలో "స్వరాజ్య"కు విరాళాలు సేకరించి తీసుకు వస్తూ వుండేవారు. ఆయన పొయ్యి తీసుకు వచ్చేవరకు న్యూస్ ప్రింట్, కార్మికుల జీతాలు, ఇతర సిబ్బంది వేతనాలు మొదలైన సమస్యలన్నింటిని ఎదుర్కొన వలసి వచ్చేది. వీటినన్నిటిని ఆ పత్రిక ఇన్‌చార్జిగా శ్రీ కృపానిధి ఎదుర్కొనవలసివచ్చేది.

"స్వరాజ్య" పత్రికలో సంపాదకీయాలు ఎక్కువగా కాసావారు వ్రాసేవారు. శ్రీ కృపానిధి కూడా ప్రతిభావంతంగా సంపాదకీయాలు వ్రాయగలిగినా, ఆ బాధ్యతను హెచ్చుగా కాసావారు స్వీకరించేవారు కృపానిధి ప్రూఫ్‌రీడింగ్‌లో దిట్ట. అది ఆయనకు ఒక కళ. ఆయన ప్రూఫ్ చూస్తే, ఒక్క తప్పు అయినాఆయన దృష్టిని తప్పించుకునేదికాదు. ఎవరికి ఏమని అప్పగించితే సమర్థంగా చేయగలరో ఆయనకు బాగా తెలుసు. నికాకి సమర్థతను అంతకంటె గీటురాయి లేదు కదా?

శ్రీ కృపానిధికి ఇదే కోపం వచ్చేదట. పనికి ఏ కొంచెం పొరపాటు వచ్చినా అందుకు బాధ్యులైన వారిపై ఎగిరిపడేవారట. పై కప్పు ఎగిరిపోయేటట్టు అరిచేవారట. అంతలోనే చల్లారిపోయి, తనచేత చివాట్లు తిన్న వారిని ఫలహారాలతో హేళ్యరసంలో ముంచేవారట. అందుచేత ఆయన ఎవరిమీద ఎంతగా, ఎన్ని సార్లు ఎగిరిపడినా వారు బాధపడేవారు కాదు.

సర్ సి. ఆర్. రెడ్డిపై విసురు

శ్రీ కృపానిధి హాస్యం నిశితమైనది. ఒక్కొక్కప్పుడు అది కటువుగా కూడా ధ్వనించేది. రాజకీయ రంగాన్ని వదిలి సర్. సి. ఆర్. రెడ్డి విద్యారంగంలోకి వెళ్ళినప్పుడు ఆయనను దాదాపు నుంచి వెళ్ళిపోవడం రాజకీయ రంగానికి నష్టం, విద్యా రంగానికి లాభమని తన సహచరుడు శ్రీ కుందూరి ఈశ్వరదత్ అనగా, సి. ఆర్. రెడ్డి రాజకీయ రంగం నుంచి నిష్క్రమించడం ఆ రంగానికి లాభం. విద్యా రంగానికి నష్టమని శ్రీ కృపానిధి వ్యాఖ్యానించారట.

కీర్తికాంక్షకానికి మారు పేరు శ్రీ కృపానిధి. ఆయన ప్రయివేటు సంభాషణలలో ఒక అభిప్రాయం వెలిబుచ్చి,

గృహ నిర్మాణాల కార్యక్రమానికి 12 కోట్ల ఋణం

జీవిత బీమా సంస్థ, యూనిట్ ట్రస్టు అంగీకారం

న్యూఢిల్లీ, మే 25— గృహ నిర్మాణాల సంస్థ ప్రారంభించిన పెక్కు అంతస్తుల నివాస భవనాల నిర్మాణం త్వరితం చేయడానికి 1970-71 సంవత్సరంలో 12 కోట్ల రూపాయలు ఇవ్వడానికి జీవిత బీమా సంస్థ, యూనిట్ ట్రస్టు అంగీకరించాయి.

అనుకూలమైన షరతులతో ఋణాలు పథకాందించడానికి జాతీయం చేసిన బ్యాంకులు యజమానులతో కూడా కార్పొరేషన్ అపార్టుమెంటు పథకాలు ప్రారంభించాలి.

నిర్మాణ కార్యక్రమాలకు కావలసిన విదేశీ మారక ద్రవ్యం సంపాదించడానికి ప్రయత్నం బ్యాంకింగ్ శాఖలు కొనసాగుతున్నాయి.

అమెరికా పి. ఎల్. 480 నిధుల నుంచి కూడా ఋణం సంపాదించాలనే సూచన కూడా ఉంది.

గృహ నిర్మాణాల సంస్థను గత నెలలో ఏర్పాటు చేసినప్పటికీ తగిన అధ్యక్షునికోసం నిర్మాణాల మంత్రిత్వశాఖ ఇంకా ప్రయత్నం చేస్తూనే వుంది.

ప్రముఖ జర్నలిస్టు శ్రీ పి. ఆర్. రామయ్య మృతి

బెంగుళూరు మే 25 — ప్రముఖ కన్నడ జర్నలిస్టు కన్నడ దినపత్రిక "తాయ్ నాడు" వ్యవస్థాపకుడు అయిన శ్రీ పి. ఆర్. రామయ్య నేటి సాయంత్రం మైసూరులో మృతిచెందారు.

కొంత కాలంగా ఆయన అస్వస్థతతో వున్నారు.

"రాగల ఎన్నికలలో తక్కిన పార్టీలతో ఒప్పందాలు చేసుకొనబోము"

కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

అవసరమైతే స్థానికంగా సర్దుబాట్లు చేసుకొనే అవకాశం లేకపోలేదని వివరణ

న్యూఢిల్లీ, మే 24—

వచ్చే జనరల్ ఎన్నికలలో జాతీయ స్థాయిలో ఏ పార్టీతోను ఎన్నికల ఒప్పందాలు చేసుకునే ఉద్దేశం తమకు లేదని అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నే డిక్కడ చెప్పారు.

ఆయన నే డిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీలతో ఎట్టి ఒప్పందాలు లేదా సర్దుబాట్లు చేసుకొనే సమస్యలేదని ఆయన అన్నారు.

వివిధ నియోజకవర్గాలకు అభ్యర్థుల నిర్ణయానికి సంబంధించిన సమస్యను గురించి ప్రస్తావిస్తూ అవసరమైనచోట్ల స్థానిక సర్దుబాట్లు చేసుకోనవచ్చునని ఆయన అన్నారు.

అయితే, వచ్చేఎన్నికలలో జాతీయస్థాయిలో తాము ఏ పార్టీతోను ఎన్నికల ఒప్పందాలు చేసుకోబోమని ఆయన చెప్పారు.

పార్టీ ఎన్నికల వ్యూహాన్ని రూపొందించడంలో ఒప్పందాలను ప్రాతిపదికగా చేసుకొనబోమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

"స్థానిక సర్దుబాట్లు" చేసుకొనే అవకాశం లేకపోలేదని ఆయన అన్నారు. అవసరమైనప్పుడు ఈ విషయాన్ని పరిశీలించగలమని ఆయన చెప్పారు.

రేపు ఇక్కడ జరగనున్న సమావేశంలో 1972 ఎన్నికలలో పార్టీ వ్యూహం, రాజకీయ పరిస్థితి, సంస్థను సంబంధించిన విషయాలు చర్చించగా చర్చనీయాంశాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

వచ్చే నెలలో జరగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చకు రానున్న ప్రధాన సమస్యలను గురించి తాము పరిశీలించగలమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

నాయకుల సమావేశం అమోదించే తీర్మానాలు, లేదా ప్రకటనలను ఎ.ఐ.సి.సి. సమావేశానికి ముందు వర్కింగ్ కమిటీ పరిశీలించగలదని ఆయన చెప్పారు.

ఈ సన్నాహక సమావేశాన్ని గురించి ప్రశ్నించగా పార్టీ కార్యకలాపాలలో వర్కింగ్ కమిటీ సభ్యులుగాక మరింత ఎక్కువమంది పాల్గొనాలని తాను అభిలషిస్తున్నట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు.

ఎ. ఐ. సి. సి. సమావేశం స్థలం

ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని నిజ్లూలో జరపాలా లేదా అన్న విషయాన్ని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. పార్మార్‌తో సంప్రతించిన తర్వాత తుది నిర్ణయం చేయగలమని ఆయన అన్నారు.

హిమాచల్‌ప్రదేశ్‌లో ఎస్.జి.ఓల సమ్మె ఫలితంగా సమావేశం స్థలాన్ని గురించి పునరాలోచించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

రేపు ప్రారంభం కానున్న సమావేశానికి కేంద్ర మంత్రులు, పార్లమెంటులోని డిప్యూటీ చీఫ్ విప్‌లు రిజిస్టేషన్ వార్డుల నాయకులు కూడా హాజరవుతారని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలియజేశారు.

"పార్లమెంట్‌ను రద్దుచేసే అవకాశం లేదు"

వచ్చే సమావేశంలో పార్లమెంట్ రద్దు కాగలదని వచ్చిన వదంతులను శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఖండించారు.

వచ్చే సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పార్లమెంటును రద్దు చేయగలరని ప్రతిపక్ష కాంగ్రెస్ పత్రిక ప్రచురించిన వ్యాసాన్ని శ్రీ జగ్‌జీవన్‌రామ్ దృష్టికి తీసుకొనిరాగా ఆయన ఇలా అన్నారు: "బడ్జెట్టు సమావేశంలోనే పార్లమెంట్ రద్దు కాగలదని వారు అనుకుంటారు."

పశ్చిమ బెంగాల్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు సమస్య

శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, మే 25—పశ్చిమ బెంగాల్‌లో ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు అధికార కాంగ్రెసు ఎట్టి అభ్యంతరం కల్పించబోదని పార్టీ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

అయితే అక్కడి మంత్రి వర్గం ఏర్పాటుకల అవకాశాలను గురించి అయన ఒక్కమాటకూడా చెప్పలేదు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించివున్న దృష్ట్యా అక్కడ ప్రస్తుతం ఎన్నికలు జరపడం వాంఛనీయం కాదని ఆయన అన్నారు.

బంగ్లా కాంగ్రెస్ నాయకునిపై హత్యా ప్రయత్నం

కలకత్తా, మే 25— బంగ్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ రతన్‌రామ్‌పై నేడు జగులా నుంచి నాడియా జిల్లాలోని హన్స్‌ఖాలికి వెళ్తుండగా కాల్పులు జరిపినట్టు ఇక్కడి తెలియు వచ్చింది.

ఆయనను శక్తినగర్ ఆస్పత్రిలో చేర్చారు. ఆయన శరీరంపై రెండు తుపాకి గుళ్ళు గాయాలు వున్నాయి.

శ్రీ రామ్‌పై ఎవరు కాల్పులు జరిపింది తెలియలేదు. నాడియా జిల్లా బంగ్లా కాంగ్రెస్ నాయకుని వెనుక నుంచి ఈ కాల్పులు జరిగాయి. ఆయనని గుర్తుపట్టక ముసుగేసి ఆ వ్యక్తి పారి అయ్యాడు.

ఈ సందర్భంగా ఎవరినీ అరెస్టు చేయలేదు. పోలీసులు తీవ్రంగా దర్యాప్తు జరుపుతున్నారు.

'సంతకాల సేకరణలో ప్రధాని జోక్యం లేదు'

అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శర్మ వివరణ

న్యూఢిల్లీ, మే 25— అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం జరపాలని ప్రారంభించిన సంతకాల ఉద్యమంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి భాగస్వామి కాదని. అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. డి. శర్మ నేడు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ ముందు సాక్ష్యం చెబుతూ తెలియజేశారు.

కాంగ్రెస్ ఎన్నిక చిహ్నం వివాదం విషయంలో ఏకధాటిగా రోజు నేడు సాక్ష్యం చెబుతూ ఆయన ఈ విషయం చెప్పారు. తనకు గుర్తున్నంతవరకు శ్రీమతి గాంధి సంతకాలు సేకరించలేదని శ్రీ శర్మ క్రాస్ పరీక్షలో చెప్పారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ న్యాయవాది శ్రీ కె. సి. శర్మ అడిగిన ఒక ప్రశ్నకు, సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభానికి కారకులు ఎవరో తనకు తెలియదని డాక్టర్ శర్మ చెప్పారు.

దేశంలో పన్నుల ఎగవేత సమస్య

అంచనా వేయడానికి శ్రీ వాంఛూ కమిటీ కృషి

న్యూఢిల్లీ, మే 25— దేశంలో పన్నుల ఎగవేత ఎమేరకు జరుగుతున్నదో అంచనా వేయడానికి, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంఛూ నాయకత్వాన వున్న ప్రత్యక్ష పన్నుల విచారణ కమిటీ ప్రయత్నిస్తున్నది.

పన్నుల ఎగవేత సమస్య పరిపాలకులకు ఆశ్చర్యం కలిగించింది. లెక్కల లోనికి రాకధనం బంతి వున్నదీ నమ్మశక్యమైనంతగా లేదు. గుర్తుదినం 1960—70 సంవత్సరాలలో రెండు నుంచి నాలుగువేల కోట్ల రూపాయలవరకు పుంతవచ్చునన్న అనధికారవర్గాల అంచనా ఉటంకనం పరిశీలిస్తున్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 1970 నాటికి 505 కోట్ల రూపాయలు గుర్తుదనం లెక్కలలోకి వచ్చినది.

వచ్చే పదేళ్ళలో 2700 మెగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తికి పథకాలు

—డాక్టర్ విక్రమ్ సరాభాయ్ సూచన

న్యూఢిల్లీ, మే 25—

వచ్చే పదేళ్ళలో 2700 మెగావాట్ల అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి, రోదసీ పరిశోధనా కార్యక్రమాలకు చతుర్థ ప్రణాళికలో తగిన సొమ్ము కేటాయించాలని అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ విక్రం సరాభాయ్ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో కార్యక్రమాలకు అణుశక్తి సంఘం రూపొందించిన పథకాలకు ప్లానింగ్ కమిషన్ కల్పించిన కోతను తగ్గించి, తాము కోరినంత సొమ్ము కేటాయించాలని అన్నారు.

ఆయన ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ 1980 నాటికి 2700 మెగావాట్ల అణుశక్తిని ఉత్పత్తి చేయడానికి, 1974 లో ఇండియాలో తయారైన నాలుగువేల రాకెట్ ఇంజిన్‌లలో తయారైన ఉత్ప్రేరకాన్ని ప్రయోగించడానికి రెండు వార్తాప్రసార ఉపగ్రహాలను తయారు చేయడానికి, విదేశాల నుంచి ఒక ఉపగ్రహాన్ని కొనుగోలు చేయడానికి ఒక పథకాన్ని రూపొందించినట్లు తెలియజేశారు.

జాదూపూర్‌లో అణువిద్యుత్కేంద్రం నిర్మాణంలో వున్న రాజస్థాన్‌లో రాణా ప్రతాప్ సాగర్, కల్పాకం అణువిద్యుత్కేంద్రాలు దాదాపు వెయ్యి మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలవని ఆయన అన్నారు.

అణు విద్యుచ్ఛక్తి కాలం నిర్ణయించిన 2700 మెగావాట్ల విద్యుచ్ఛక్తికి మిగతా వెయ్యి మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి మరికొన్ని కేంద్రాలు నెలకొల్పాలని తాము సూచించినట్టు డాక్టర్ సరాభాయ్ వెల్లడించారు.

ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం చేయాలని చెబుతూ పరిశోధన అభివృద్ధి కార్యక్రమం పురోగతికి ఇవి ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

పేద వర్గాలకు పరిపతి సౌకర్యం కల్పించే పథకాలు

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, మే 25—మధ్య తరగతిలోని క్రింది వారికి, సమాజంలోని పేదవారికి ఋణాలు ఇచ్చే పథకాలను జాతీయం చేసిన బ్యాంకులు రూపొందించాలని. మాజీ కేంద్ర మంత్రి అధికార కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం కోరారు.

వాణిజ్య బ్యాంకుల సన్నాహక సమావేశంలో పరిశీలనకు "బ్యాంకుల జాతీయకరణ తరువాత కార్యక్రమం" అను సమస్యపై సమర్పించిన పత్రంలో శ్రీసుబ్రహ్మణ్యం ఈ విషయం చెప్పారు. బ్యాంకుల జాతీయకరణతో ప్రజలు పెట్టుబడిని ఆశలు నెరవేరకపోతే, ప్రజలలో అసంతృప్తి పెరిగి, కాంగ్రెస్ సంస్థ పట్ల వ్యతిరేకతను దారితీస్తుందని అయన తెలియజేశారు.

బ్యాంకుల నుంచి అప్పులివ్వడం ద్వారా పట్టీ వ్యాపారుల అప్పులు లేకుండా చేయడానికి, ఆ ఋణాలు తక్కువగా స్వల్ప మొత్తాలలో తరిగి చెల్లించేటట్లు ఒక పథకం రూపొందించాలని అయన సూచించారు.

సౌరాష్ట్ర ప్రాంతంలో వరి గొడ్డులకు 17 మంది మృతి

రాజకోట, మే 25— సౌరాష్ట్ర ప్రాంతంలో ప్రస్తుతం వీస్తున్న వడగాడ్పులకు ఇంతవరకు పదిహేను మంది చనిపోయారు. ఆ ప్రాంతంలోని వివిధ జిల్లాల నుంచి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

అయిదుగురు వడగాడ్పులకు చనిపోగా, పన్నెండు మంది ఉరకోళ్ళ సంబంధమైన జబ్బు వల్ల చనిపోయారు.

భావనగర్ జిల్లాలోనే పన్నెండుమంది చనిపోయారు.

రాజమండ్రి మునిసిపల్ కాంపౌండ్‌లో పోలీస్ స్టేషన్ నిర్మాణం

రాజమండ్రి, మే 26— రాజమండ్రి మునిసిపాలిటీ కాంపౌండులో వున్న పెయ్యి ఆడుగుల స్థలాన్ని పోలీస్ స్టేషన్ నిర్మాణానికి యివ్వడానికి నిన్న మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించినట్లు తెలుస్తున్నది.

గతంలో రాష్ట్ర ప్రభుత్వం సుబ్రమణ్యస్వామి దేవస్థానం లో ఈ పోలీస్ స్టేషన్ ను నిర్మించడానికి తలపెట్టింది. ప్రస్తుతం ఆ ఉద్దేశాన్ని మార్చుకొన్నట్టు తెలుస్తున్నది.

మూతపడిన సౌందర్య మోటార్ వర్క్స్ ను తిరిగి ప్రారంభించడానికి తమిళనాడు ప్రభుత్వం సంకల్పించినట్టు మద్రాసు వార్త.

కోనసీమ ప్రాంతంలో పంచాయతీ ఎన్నికలు

2132 నియోజకవర్గాలలో 5277 మంది నామినేషన్లు దాఖలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, మే 25— కోనసీమ ప్రాంతంలోని 2132 పంచాయతీ నియోజకవర్గాలలోను 5277 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

అమలాపురం డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ కె. సర్వేశ్వరరావు ఈ విషయాన్ని నే డిక్కడ పత్రికల వారికి తెలియజేశారు.

అమలాపురం సమితిలోను 37 పంచాయతీలలో పోటీలు లేవు.

పి. గన్నవరం సమితి ఉపాధ్యక్షుడు, అతని సహచరులు బెల్లంపూడి పంచాయతీకి పోటీలేకుండా ఎన్నికయ్యారు. అయిదు సమితులలోను మరికొన్ని పంచాయతీలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించవచ్చునని తెలుస్తున్నది.

ముమ్మిడివరం సమితిలో ఎనిమిది పంచాయతీలు, అమలాపురం సమితిలో ఎనిమిది పంచాయతీలు రాజోలు సమితిలోని ఒక పంచాయతీ వాటి కాలపరిమితి పూర్తి కానందున ఎన్నికలు జరగడంలేదు.

287 గ్రామాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు

కర్నూలు జిల్లాలో పరిస్థితి

కర్నూలు, మే 26—కర్నూలు జిల్లాలో మొత్తం 781 గ్రామ పంచాయతీలలో 287 చ ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినట్టు ఇక్కడి అధికార వర్గాలు తెలియజేశాయి.

ఎనిమిదవ గ్రామ పంచాయతీల ఎన్నికలు హైకోర్టు ఉత్తరువు కారణంగా ఓటిపోయాయి.

మహబూబ్‌నగర్ జిల్లాలో 186 గ్రామాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు

మహబూబ్‌నగర్, మే 26— మహబూబ్‌నగర్ జిల్లాలోని మొత్తం 615 గ్రామ పంచాయతీలలో 186 సంస్థలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినట్టు జిల్లా పంచాయతీ అధికారి ప్రకటించారు.

పాలెగెడ్డి గూడా, పెద్దగూడెం, కిష్టాపూరు, ముదిమల్ పంచాయతీ ఎన్నికలలో ఒక్కటుకూడా నామినేషన్ వేయలేదు.

నాగర్ కర్నూల్ పంచాయతీలో ఒకే ప్లానాకి పన్నెండు మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.

శ్రీనగరం సమితి 20 మైళ్ళ దూరంలో వున్న అవంతపూరు చిన్న పంచాయతీ 21 వ తేదీన జరిగిన జీప్ ప్రమాదంలో అలోచనకు మరణించారు.

శ్రీచారు మజుందార్ అరెస్టు?

నక్సలైట్ అగ్రనాయకుడు

గౌహతి, మే 25 — ఉత్తర కామరూప జిల్లాలో విన్న ఒక నక్సలైట్‌ను అరెస్టు చేశారు. అయన పశ్చిమబెంగాల్ నక్సలైట్ అగ్రనాయకుడు శ్రీ చారు మజుందార్ అని విశ్వసిస్తున్నట్టు నేడిక్కడి అధికారవర్గాలవారు చెప్పారు.

అరెస్టు అయిన వ్యక్తి ఎవరు. అయినది తెలుసుకోవడానికి పోలీసు ఉన్నతాధికారులు పూర్తి ఉద్యోగులు అతనిని ప్రశ్నిస్తున్నారు. అయనను ఉత్తర కామరూప్ ఇంటి గౌహతికి పోలీసు జీపులో తీసుకొని వచ్చారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఇప్పటికి 250 మంది నక్సలైట్లను అరెస్టు చేశారు.

శరణాలయానికి భవనం

రేపల్లెలో మంత్రిచే ప్రారంభోత్సవం

రేపల్లె, మే 26— 40 వేల రూపాయల ఖర్చుతో శ్రీమతి ఎం. వెంకటసుబ్బమ్మ నిర్మించిన "కమలాదేవి అనాథ బాలిక శరణాలయం" భవనానికి నేడు ఇక్కడ రాష్ట్ర చేనేత సహకార శాఖామంత్రి శ్రీ అన్నగాని భగవంతరావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ భగవంతరావు మాట్లాడుతూ శ్రీమతి వెంకటసుబ్బమ్మ ఎంతో కృషిచేసి నిర్మించిన ఈ శరణాలయం భవనం అనాథ బాలికలకు ఉపయోగంగా పుస్తకాలకు అప్పగిస్తామని అన్నారు.

నెల్లూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టరు శ్రీ పి. సూర్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ దాలిపర్తి వెంకయ్య అతిథులను పరిచయం చేశారు. శ్రీ బొడ్డపాటి మోహనప్రసాద్ వందన సమర్పణ చేశారు.

శరణాలయం మేనేజరు శ్రీమతి వెంకటసుబ్బమ్మ మంత్రికి స్వాగత పత్రాన్ని సమర్పిస్తూ, శరణాలయానికి డైనింగ్‌హాలును నిర్మించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీమతులు యం. చిన్నమ్మ, కాంధూరి శీతారామయ్య సిద్ధాంతిని దుర్గయ్య, మానిల వెంకట్రామయ్య ఎ. వి. ఎస్. ఆర్. ఆంజనేయులు, కె. పి. కృష్ణయ్యచౌదరి, జి. లాజరస్, తోనేపూడి సుబ్రహ్మణ్యం, పి. హెచ్. వెంకటేశ్వర్లు మొదలయినవారు ఈ శరణాలయాన్ని అభివృద్ధిపరచవలసిని కోరుతూ ఉపన్యసించారు.

పులివెందులలో పోలీసు కాల్పులు

ఏ పరిస్థితులలో జరిగినవి పోలీసు అధికారి వివరణ

కడప, మే 26— కడపజిల్లా పులివెందులలో ఈ నెల 21 వ తేదీన పోలీసులు ఉపాధి కార్మికులు జరిపిన గురించి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పత్రికా ప్రతినిధులతో చిన్న ప్రస్తావించి, పులివెందులలోని రెండు కక్షిదారుల మధ్య ఎన్నికల సమస్యలు ప్రతిచిట్టు ఎత్తుకుంటేనిపిగా తయారైందని, ఇదుగుమెట్ల స్వల్పవిషయంపై ఘర్షణ పడ్డారని అన్నారు.

ఇదుగుమెట్ల ప్రాంతానికి ఆయుధాలతో కొట్టాడుట నిర్మిమయ్యారని పులివెందుల పోలీసు ఇన్‌స్పెక్టర్ ప్రకటించి ఉండమని ఇదుగు వర్గాలకు విజ్ఞప్తిచేసినా, పరిస్థితి చెయ్యిదాటిపోయి ప్రమాదం ఏర్పడిందని. తుపాకి కాల్పులకు అల్లర్లు ఇవ్వడం జరిగిందని అయన వెల్లడించారు.

ఎనిమిదిగురు పోలీసులు గాయపడ్డారని పేర్కొంటుంనంది వారు పారిపోయారని, పోలీసులు కాల్పులు కాల్పులనిలదుయితే, పులివెందులలో తీవ్రమైన రక్తపాతం సంభవించి ఎన్నో ప్రాణాలు పోయేవని అయన చెప్పారు. పరిస్థితి ఇంకొంత అక్కడ ఎర్పాటుచేసినట్టు అయన తెలియజేశారు.

రాష్ట్రాల అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు

అవసరమని ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ గాడ్గిల్ వివరణ

బెంగుళూరు, మే 25—

రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి 25 సంవత్సరాల దీర్ఘకాల ప్రణాళికలను రూపొందించుకోవాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ నేడు కోరారు.

మైసూరు రాష్ట్ర ఆర్థిక, గణాంక సంస్థ ప్రకటించిన కరపత్రాన్ని అవిష్కరిస్తూ డాక్టర్ గాడ్గిల్ ఈ విషయం చెప్పారు. 1956 లో మైసూరు నూతన రాష్ట్రంగా ఏర్పడి నప్పటినుంచి సాధించిన ఆర్థికాభివృద్ధిని ఆ కరపత్రంలో వివరించారు. అటు వంటి సమగ్రాభివృద్ధి ప్రాంతీయ అసమానతలు తొలగించుటకు తోడ్పడుతుందని శ్రీ గాడ్గిల్ చెప్పారు.

ఆ కరపత్రాన్ని ప్రచురించినందుకు ఆయన అభినందించారు. అన్ని స్థాయిలలోను రాష్ట్ర ప్రణాళికలను రూపొందించడానికి అటువంటి సరియైన లెక్కలుపూర్తిగా అవసరమని కూడా అయన చెప్పారు.

వివిధ కాలాల మధ్య సమన్వయం అవసరమని. ఈ సూచనాన్ని చక్కగా వ్యాఖ్యానించుటకు అధికార వ్యవస్థ ఉంటే ఏ ప్రణాళిక అయినా జయప్రదం కాగలదని. అర్థవంతం కావడానికి తోడ్పడుతుందని డాక్టర్ గాడ్గిల్ చెప్పారు.

జనాభా పెరుగుదలను కంట్రోలు చేయవలసిన అవసరం గురించి కూడా ఆయన నొక్కి చెప్పారు. ప్రతి రాష్ట్రం ఒకే రకంగా అభివృద్ధి చెందడానికి వీలుగా లభ్యమయ్యే మానవశక్తిని సమర్థవంతంగా వినియోగించాలని శ్రీ గాడ్గిల్ చెప్పారు.

జనాభా పెరుగుదల ప్రణాళికను సఫలంగా అమలుజరపడానికి అడ్డంకిగా తయారౌతున్నదని. అందువల్ల, దానిపై పూర్తి కంట్రోలు రాష్ట్ర ప్రభుత్వాలకు వుండాలని అయన చెప్పారు.

ఆ ఎత్తుగడ సఫలం రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె. పట్టన్నస్వామి అధ్యక్షత వహించారు. ప్రణాళిక మరింత జయప్రదం కావడానికి రాష్ట్రంలోని గణాంక యంత్రాంగాన్ని మెరుగుపరచవలసిన అవసరంకలదని అయన చెప్పారు.

కేరళ ప్రభుత్వం పట్ల ఆర్. ఎస్. పి. వైఖరి

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చౌదరి వివరణ

తిరువేంద్రం, మే 25 ప్రస్తుత కేరళ మంత్రి వర్గం కాంగ్రెస్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి మనుగడ సాగిస్తే, అటువంటి ఎర్పాటికి తమకు ఇష్టం లేదని ఆర్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.బేబీ నే డిక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ. అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పక్ష సంఘటన కార్యక్రమాన్ని ఇంతవరకూ అమలు పరించలేదని. అందువల్ల అది కొనసాగగ వలసిందేనని తమ వాదన అభిప్రాయమని అయన చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర పాలక సంయుక్త సమావేశం ప్రస్తుతం జరుగుతున్నదని. కాంగ్రెస్‌లో చీలికలు ఏర్పడిన దృష్ట్యా దేశంలోని రాజకీయ పరిస్థితి గురించి ఆ సమావేశంలో చర్చిస్తున్నట్లు అయన తెలియజేశారు. చర్చలు మే 27వ తేదీ వరకు కొనసాగుతాయి.

ప్రండ్ కార్యక్రమాన్ని అమలుజరపడానికి సిద్ధమయ్యే ఐక్యసంఘటనలోని ఏ వారు అయినా ప్రభుత్వం ఏర్పాటుచేస్తే తమ వాళ్ళు సమర్థిస్తారని చెప్పినట్టు శ్రీ ఎ.బేబీ చెప్పారు. కేరళలో రాష్ట్రపతి పాలన ఏర్పడకుండా తప్పించాలన్న కోరికతో అంతరకారణమేమిటని కాంగ్రెసు మద్దతుపై ఆధారపడి ప్రభుత్వమేదైనా తాము కోరమని అయన అన్నారు.

బెంగాల్‌లోని పరిస్థితిని గురించి కూడా కేంద్ర కార్యవర్గం చర్చిస్తున్నదని. ఆ రాష్ట్రంలో ఇప్పుడు రెండు ఐక్యసంఘటనలు వున్నాయని. ఆ రాష్ట్రంలో త్వరలో మధ్యంతరం ఎన్నికలు జరపడం తమ వాదన అభిమతమని శ్రీ బేబీ చెప్పారు.

(శ్రీ అచ్యుతమేనన్ మంత్రి వర్గంలోనే డాక్టరిగాని సమర్థించడానికిగాని అనుమతి ఇవ్వవలసిందని కేరళ రాష్ట్ర శాఖ కేంద్ర కార్యవర్గాన్ని కోరిందని వచ్చిన పత్రికా వార్తలను శ్రీ చౌదరి ఖండించారు. వాటికి ఆధారం లేదని. ఈ విషయంలో తుదినిర్ణయం ఏదీ తాము చేయలేదని అయన చెప్పారు

"న్యూయార్క్, మే 25 — వైనాతో యుద్ధం చేయవలసినదే అయితే యుద్ధంలో సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి బ్రెజ్నేవ్ ఒక శ్రీమంతులతో రుమేనియా నాయకుడు సిమా వెయ్యాలని కోరినట్టు "న్యూస్‌వీక్" పత్రిక తన్ను వెల్లడించింది.

జల్పాయిగురిజిల్లాలో రైల్వే హైస్కూల్‌పై నక్సలైట్ దాడి

కలకత్తా, మే 25— జల్పాయిగురి జిల్లా అలీపూర్ ద్వార్ పట్టణంలోని తరతాన్యసహకారి రైల్వే బాలికోన్నత పాఠశాలపై గత శనివారం నక్సలైట్ ఎర్రజెండా బగురవేశారు.

రైల్వేరిపి, అలీపు గదులను కూడా నక్సలైట్ ధ్వంసం చేశారు.

వీరు బెంచులను, వినరి, రికార్డులను, పుస్తకాలను తగులబెట్టినట్టు అధికారి రీత్యా నే డిక్కడను వర్తమానం చేరింది.

ఈ సందర్భంలో పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేదు.

ముగురు ప్రముఖ నక్సలైట్స్ అరెస్టు

హుగ్లీ జిల్లా బాగకర్, ఛత్రేశ్వర్ ప్రాంతంలో ముగురు నక్సలైట్ ప్రముఖులను నిన్న పోలీసులు అరెస్టు చేశారు.

వరంగల్లు జిల్లాలో అగ్ని బాధితులకు రుణాలు

మంజూరు చేయడానికి జిల్లాపరిషత్తు అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, మే 26— వరంగల్లు జిల్లా పరిషత్తు జనరల్‌బాడీ సమావేశం నిన్న పరిషత్ ఆఫీసులో జరిగింది. పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు.

వరంగల్ జిల్లాకు చెందిన రాజులకొత్త పల్లి, అల్లాబల్లి, షాన్‌పల్లి అన్నారం, బంధనపల్లి గ్రామాలలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదాలలో నష్టపోయిన వారికి అప్పులివ్వాలని తీర్మానించారు.

ఒక్కొక్క వ్యక్తికి 500 రూపాయలకంటె ఎక్కువగా అప్పులివ్వరాదని కూడా తీర్మానించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ సమావేశంలో ప్రసంగిస్తూ, జిల్లాలో మొత్తం 300 ఇళ్ళు తగులబడిపోయాయని. మూడు లక్షల రూపాయలవరకు అస్తినష్టం జరిగిపుంటుందని అన్నారు. ఇప్పటికి 25 వేల రూపాయలు అగ్నిబాధితులకు పంపినట్టు అయన తెలియజేశారు.

ధార్వార్ జిల్లా కమిటీ సస్పెన్షన్

బెంగుళూరు, మే 25 మైసూరు ప్రదేశ్ అధికార కాంగ్రెసు తాత్కాలిక కమిటీ కన్వీనర్ శ్రీ డి. దేవరాజ్ ఉర్స్ నేడు ధార్వార్ జిల్లా కమిటీని సస్పెండ్ చేసి దాని స్థానంలో శాసనసభ్యుడు శ్రీ కె. హెచ్. పాటిల్ కన్వీనరుగా 17 మందితో కూడిన అడిహాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

ఆ జిల్లా నుంచి కమిటీ సమావేశాలలో పాలొనడానికి తొమ్మిదిమందిని శాశ్వత ఆహ్వానితులను కూడా శ్రీ ఉర్స్ నియమించారు.

వారిలో కేంద్ర డిప్యూటీ మంత్రిణి శ్రీమతి సరోజినీ మహిషి. శ్రీ ఎఫ్. హెచ్. మొహిసిన్, శ్రీ డి. పి. కర్మార్కర్ (ఇద్దరూ పార్లమెంటు సభ్యులు). శ్రీ ఆర్. ఎమ్. పాటిల్ (శాసన సభ్యుడు) శ్రీ కె. ఎఫ్. పాటిల్ (ఇద్దరూ మాజీ మంత్రులు) ఉన్నారు.

జాతీయ జీవితంలో వి. ఎల్. డబ్ల్యు. ల ప్రముఖ పాత్ర

నల్గొండ జిల్లా కలెక్టరు ఉద్ఘాటన

నల్గొండ, మే 26 — నల్గొండ జిల్లా వి. ఎల్. డబ్ల్యు. ల. గ్రామ సేవకుల

కంబోడియాలో, దక్షిణ వియత్నాంలో

కమ్యూనిస్టు కేంద్రాలకై పెద్దయెత్తున గాలింపు

చైనా-ఉత్తర వియత్నాంల మధ్య సరికొత్త సైనిక ఒప్పందం

సైగాన్, మే 26 —

కంబోడియాలో వేలాది అమెరికన్ సేనలు, దక్షిణ వియత్నాం సేనలు ఒక వైపున మరిన్ని కమ్యూనిస్టు సేనలకోసం, వారి సప్లయి కేంద్రాలకోసం దాడికి గాలింపు ప్రారంభించగా, మరొక వైపున దక్షిణ వియత్నాంలోని ఉత్తరాది రాష్ట్రాలలో ఉత్తర వియత్నాం సైనిక కేంద్రాలపైన అమెరికా బాంబర్ విమానాలు నేడు పెద్ద ఎత్తున దాడి జరిపాయి.

చైనా, ఉత్తర వియత్నాంలు నేడు సరికొత్త సైనిక, ఆర్థిక సహాయం ఒప్పందంపై సంతకాలు చేశాయి.

దక్షిణ వియత్నాంలో నిన్నటికి మంచి లం బాంబు దాడులకు దిగుతూ వున్న ఉత్తర వియత్నాం సేనల స్థావరాలపైన, బంకర్లపైన అమెరికన్ బి-52 బాంబర్లు మూడు వేల టన్నుల బాంబులు వేశాయి.

నిన్నటికి మంచలాలకి దక్షిణంగా ఒక చోట దక్షిణ వియత్నాం సేనలకు, ఉత్తర వియత్నాం సేనలకు మధ్య పోరు ప్రారంభమై బాంబర్లు బాంబులు వేశాయి.

ఈ దాడిలో 40 మంది కమ్యూనిస్టు సైనికులు మరణించినట్టు అధికారులు ప్రకటించారు. సాలగురు దక్షిణ వియత్నాం సైనికులు కూడా చనిపోయారు. 16 మంది గాయపడ్డారు.

పీకింగ్ - హనోయ్ల సైనిక ఒప్పందం

హాంకాంగ్, మే 26— సరికొత్త సైనిక, ఆర్థిక సహాయక ఒప్పందంపై పీకింగ్‌లో చైనా, ఉత్తర వియత్నాంలు సంతకాలు చేశాయని రేడియో హనోయ్ మరొక ప్రకటించింది. ఈ ఒప్పందం క్రింద తాను చేసే సహాయానికి చైనా, ఉత్తర వియత్నాంనుంచి ప్రతిఫలం తీసుకోదు.

ఒప్పందం ఏ వివరాలను రేడియో తెలుపలేదు.

అమెరికాపై ఇండో-చైనా ప్రజలు చూపిన పట్టుదలకి తన సంఘీభావ సహకారాన్ని చైనా ప్రకటించిన తరువాత ఒప్పందం జరిగింది.

నిక్సన్‌తో విభేదించే ప్రభుత్వాధికారులం

రాజీనామా చేసే అభ్యంతరం లేదని వైట్‌హౌస్" ప్రకటన

వాషింగ్టన్, మే 26—ప్రెసిడెంట్ నిక్సన్ ఇండో-చైనా విధానాన్ని వ్యతిరేకించే ప్రభుత్వ అధికారులెవరైనా సరే తమ పదవుల నుంచి తప్పుకోవలసిందే రాజీనామా ఇచ్చి పోవచ్చునని అమెరికన్ అధ్యక్షుడి కార్యాలయం "వైట్ హౌస్" ప్రతినిధి రోనాల్డ్ జిగ్లర్ నిన్న ప్రకటించాడు.

"ప్రెసిడెంట్ విధానానికి కట్టుబడివుండి తమ మామూలు బాధ్యతలను నిర్వహించలేదా అన్నది పరిశీలించి అన్నది ఆయనే నిర్ణయించుకోవలసి వస్తుంది" అని ఆయన అన్నారు.

"క్రమశిక్షణలో మెలగండి"

కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీ కమలాపతి త్రిపాఠి సలహా

మీరట్, మే 28— పరస్పర ఆరోపణలు, కలహాలతో కాలం గడుపుతూ వుంటే వాళ్ళు ఓడిపోతారు తప్పదు కనుక క్రమశిక్షణతో మెలగవలసినదిగా ఉత్తరప్రదేశ్ అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి పార్టీ కార్యకర్తలకు సూచించాడు.

సైనిక భవనపై కాంగ్రెస్ కార్యకర్తళ సమక్షంలో ప్రసంగిస్తూ, నిరాదరణతో సోషలిజం నాశ్యించకపోవటం అయన హెచ్చరించాడు.

ప్రతిపక్ష కాంగ్రెస్, స్వతంత్ర జనసంఘ్‌లతో పెట్టుకున్న అవగాహనలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని అయన పేర్కొన్నాడు.

విషాహారంవల్ల నలుగురు పిల్లలమృతి

బారిసూ, మే 26 — ఇక్కడికి సమీపంలోని కైరీ అనే గ్రామంలో 8-14 ఏండ్ల మధ్య వయస్సుగల నలుగురు పిల్లలు గతవారం విషాహారంవల్ల మరణించినట్టు అధికారులు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఈ నలుగురు పిల్లలు ఒకఅనాథ శిశువులు.

బొంబాయి-మెంగ్లూరు రైలు మార్గం నిర్మాణం గురించి సర్వేజరపాలన్న ప్రైమరు పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆంగీకరించినట్టు ప్రైమరు మత్స్య పరిశ్రమలశాఖ సహాయమంత్రి శ్రీ హెచ్. వి. లింగారెడ్డి తెలియజేశారు.

లోక్ తాంత్రిక్ కాంగ్రెస్ రద్దు

పాట్నా, మే 26— బీహార్ అసెంబ్లీలో తొమ్మిది మంది సభ్యులుగల లోక్ తాంత్రిక్ కాంగ్రెసును నేడు రద్దు చేశారు.

లోకతాంత్రిక్ కాంగ్రెసు కార్యవర్గం లెజిస్లేటర్ పార్టీల సంయుక్త సమావేశంలో ఈ మేరకు నిర్ణయం చేశారు.

ఈ సమావేశం పార్టీ చెయిర్మన్ శ్రీ బోలాప్రసాద్ అధ్యక్షతన జరిగింది.

నాలుగున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో సభ్యులందరు తరువాత పార్టీని రద్దు చేస్తూ తీర్మానం చేశారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అవి సమీక్షలో తమ తమ పాత్ర ఏమి చేస్తున్న తీరును పరిశీలించిన తరువాత ప్రజాస్వామ్య భద్రతకు పార్టీల సంఖ్య అధికంగావుండడం మంచిదని కాదని భావించి పార్టీ రద్దుకు తాము నిర్ణయించినట్టు తీర్మానంలో వివరించారు.

ఇండియా-నేపాల్ వాణిజ్య చర్చలు

తిరిగి జూన్ మొదటి వారంలో

ఖట్మండూ, మే 26 — ఇప్పటికి అనేక మారాలుగా నానుతున్న ఇండియా-నేపాల్ వాణిజ్య చర్చలు తిరిగి ఖట్మండూలో జూన్ మొదటి వారంలో ప్రారంభమవుతాయని నేడిక్కడ విన్నవనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

జూన్ ఆరవ తేదీన భారత ప్రతినిధి వర్గం ఇక్కడికి రావచ్చునని అంటున్నారు.

మధ్యరింగం సేనానిగా నియుక్తులైన లెఫ్టినెంట్ జనరల్ పి. ఎన్. భగత్

పరిశ్రమలకి ఆధునిక యంత్రాల వినియోగం

హైదరాబాద్‌లో జరిగిన వ్యవసాయ సాంకేతిక నిపుణుల సభలో కన్వర్ సూచన

హైదరాబాద్, మే 26 — మెట్ట సాగు బడిని విజయవంతం చేయడానికి మాగాణి వ్యవసాయంలో అనుసరిస్తున్న పద్ధతులను ప్రవేశపెట్టడానికి వ్యవసాయ పరిశోధనలో ఇంతవరకు సాధించిన పురోభివృద్ధిని సుస్థిరం చేయడానికి పెద్ద ఎత్తున కృషి జరపాలని నే డిక్కడ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జె. ఎస్. కన్వర్ సూచించారు.

వ్యవసాయ సాంకేతిక నిపుణుల, పరిశోధకుల వార్షిక సమావేశానికి డాక్టరు కన్వర్ అధ్యక్షత వహించారు.

మెట్ట సాగుబడిని అభివృద్ధి పరచడానికి ఈ సంవత్సరం నుంచి బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు అయన తెలియ జేశారు.

ఈ నూతన కార్యక్రమం మన శక్తి సామర్థ్యాలను సన్నగిల చేసేదిగాకాకుండా వ్యవసాయ పురోభివృద్ధి కృషిని త్వరితం కావించడానికి తోడ్పడగలదన్న విశ్వాసాన్ని అయన వ్యక్తం చేశారు.

మనకు అవసరమైన యంత్ర పరికరాలను తయారుచేసికొని సాధనసంపత్తిని సమీకరించుకొన్న పక్షంలో పెద్ద వ్యవసాయాన్ని పరవంతం కావించడం సాధ్యంకాగలదని తాను ఆశిస్తున్నట్టు డాక్టర్ కన్వర్ తెలిపారు.

గోధుమ సేద్యంలో దేశం అద్భుత పురోభివృద్ధిని సాధించింది. దానికి కావలసిన యంత్ర పరికరాలను దేశంలోనే తయారు చేసికొనగలుతున్నామని, వ్యవసాయదారులు వాటిని విరివిగా ఉపయోగిస్తున్నారని డాక్టర్ కన్వర్ పేర్కొన్నాడు.

అయితే, పరిసేద్యం విషయంలో కొన్ని రకాల యంత్రాలను వినియోగిస్తున్నప్పటికీ గణనీయమైన పురోభివృద్ధిని సాధించలేక పోయామని అయన చెప్పాడు.

వరి సాగుబడి ఇప్పటికీ కాయకష్టం మీదనే ఎక్కువగా ఆధారపడివుంది. ఇటీవల కొన్ని సంవత్సరాలుగా దేశంలోని పెక్కు ప్రాంతాలలో నాట్లు జరిగే తరుణంలో కూలీల కొంత హెచ్చుగా కనిపించింది, యంత్రాల సహాయంతో విత్తనాలు జల్లడం, నాట్లు వేయడం మొదలైన పనులు చేసిన పక్షంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించవచ్చునని అయన విశదీకరించారు.

అటి యంత్ర పరికరాలను రూపొందించడానికి కొంత కృషి జరిగింది. అయితే అది ప్రాథమిక దశలోనే కలదని అయన చెప్పారు.

ఈ సమావేశానికి ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ భారత వ్యవసాయ పరిశోధన సంస్థ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ, పోర్డ్ ఫౌండేషన్ సంస్థల ప్రతినిధులు వ్యవసాయ పరికరాల తయారీదారుల ప్రతినిధులు హాజరైనారు.

శ్రీ పుల్లారెడ్డి వివరణ

దేశానికి వ్యవసాయ, సాంకేతిక నిపుణులు ఎక్కువగా అవసరమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ ఎ. పుల్లారెడ్డి సూచించారు.

వ్యవసాయ, సాంకేతిక నిపుణుల మూడు రోజుల సమావేశానికి నేటి ఉదయం ఇక్కడ శ్రీ పుల్లారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ, వ్యవసాయ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికి వ్యవసాయపు ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులుమాత్రం దానికి తగినట్టుగా తర్ఫీదు పొందలేదని చెప్పారు.

తక్కువ పెట్టుబడి తోటి నడిచే వ్యవసాయ యంత్రాలను అభివృద్ధి పరచుకొనడానికి పట్టభద్రకార్యక్రమాన్ని అమలు పరచుకొనవలసిన అవసరాన్ని శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

అటి వ్యవసాయ పరికరాలు సన్నకారు రైతులకు అందుబాటులో వుండాలని, ప్రత్యేక నైపుణ్యం అవసరం లేకుండా వాడుకొనగలిగి వుండాలనియనుకూలించారు

పూర్తి ప్రమాణం మేరకు పనిచేయకుండా వున్న ఉక్కు మిల్లులు వంటి ఫ్యాక్టరీలలో ట్రాక్టర్లను, ఇతర వ్యవసాయ పరికరాలను ఉత్పత్తి చేయాలని అయన సూచించారు.

ఇండియా రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ బి.ఎన్. అడార్కర్ డేయరీ బ్యాంకింగ్ సంస్థలు (గ్రామీణ ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతున్న దృష్ట్యా వాటికి ఉజ్వల భవిష్యత్తు కలదని పేర్కొన్నట్టు బొంబాయి వార్త.

సత్తెనపల్లి సర్పంచ్‌ని పొడిచి చంపిన తీరు

షేక్ బికారిసాహెబ్ చెప్పిన సాక్ష్యం

("ఆంధ్రజ్యోతి' విలేకరి)

గుంటూరు, మే 26— సత్తెనపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీ అత్తి హుస్సేనును విన్న నాయంత్రం ఇక్కడి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో జరిగిన విచారణలో షేక్ బికారి సాహెబ్ సాక్ష్యం చెబుతూ ఇలా అన్నాడు;

"నాది సత్తెనపల్లి. చనిపోయిన అత్తీ, ఈ ముద్దాయిలు నాకు తెలుసు. జనవరి 27 వ తేదీ మంగళవారంనాడు నేరం జరిగింది. సత్తెనపల్లిలో రెండుపార్టీలున్నాయి. ఒక పార్టీకి అత్తీ, రెండవ పార్టీకి వెలుగూరి వెంకటేశ్వర్లు చాపరాల కృష్ణబ్రహ్మం నాయకులు.

"27 తేలవాడు ఆదివారం మనిషిచే అత్తీ నన్ను పిలిపించాడు. "మా అన్న గారికి జబ్బుగావుంది. హాస్పటల్‌లో చేర్పించడానికి నేను గుంటూరు పోతున్నాను. ఈ రోజు సరసరావుపేటలో వాయిదావుంది. నివుఅక్కడికుపోయి కాయంత్రం గుంటూరయ్యమని" చెప్పాడు. "నాకు సుస్తీగా ఉంది" అని అప్పుడే చిన్నకారు తెప్పించి గుంటూరు వెళ్ళాడు. నేను, కత్తెర రాములు వగైరాలు ఆర్. టి. సి. బస్సులో సరసరావుపేట వెళ్ళాము. రెండున్నర గంటలకు తీర్పువెప్పే కేసును కొట్టివేశారు. సాయంత్రం సుమారు ఆరు గంటలకు గుంటూరు వచ్చాను. కూరగాయల మార్కెట్టువద్ద బస్సుదిగి బ్రాడీపేట వచ్చాను."

ప్రశ్న :అది రోడ్డుకు అవతలా?ఇవతలా?

బికారి : అవతల. అరగదిలో పేట.

వారిఅన్నగారి ఇంటికి పోయాను. నేను పోయినప్పుడు అత్తీగారు లేరు. సన్నిధానం నరసింహమూర్తి ఉన్నాడు. "వారి అన్నయ్య గారిని ఆసుపత్రిలో చేర్చాడు. అత్తీ గుండెపోటి వెంకటప్పయ్యతో కలసి అన్నయ్యకు టిఫిన్ తీసికొనిపోయాడు" అని చెప్పాడు. నేను హాస్పటల్‌కు వెళుతుండగా గూడ్సు షెడ్‌కు దిగ్గరగా అత్తీ, వెంకటప్పయ్య కలసి వస్తూ నాకు ఎదురయారు. సరసరావుపేటలో కేసు కొట్టివేశారని చెప్పాను. ముగ్గురం మాటాడుకొంటూ ఓవర్ బ్రిడ్జివైపు వస్తున్నాము. వెంకటప్పయ్య నాలుగు గజాల ఎత్తుగా వస్తున్నాడు.

"అప్పుడు ఘడియ ఏడున్నర గంటలయి ఉంటుంది. బ్రిడ్జిమీద ప్రక్కనవున్న రైల్వే స్థలంలో ఎడుగా లైట్లు వెలుగుతున్నాయి. ఓవర్ బ్రిడ్జి మెట్లు ఎక్కుసందులోనికి వచ్చాము. అటు ఇటు గోడలున్నాయి. కొంతదూరం వెళ్ళేసరికి వెలుగూరి వెంకటేశ్వర్లు, చాపరాల కృష్ణబ్రహ్మం, కొత్తారి వెంకటాద్రి, సయ్యద్ హుసేన్, వెంకటప్పయ్య లొలగవేసికొనివచ్చి అత్తీని చుట్టుముట్టారు. వెలుగూరి, కృష్ణబ్రహ్మం "చూస్తారేమిరా పొడవండి" అని అన్నాడు. వెంకటాద్రి అత్తీకి ముసుగువేసాడు. హుసేన్ పొడుగులో నుంచి కత్తితీసి అత్తీ గొంతులో పొడిచాడు. అత్తీ అమ్మా" అని ఎదురు ప్రక్కకు పరిగాడు. హుసేనుతిరిగి నెత్తిమీద పొడిచాడు. వెంకటాద్రి పీపుమీదుగా కండిచేతిమీద పొడిచాడు.

ఎవత్తగారిని ఎందుకు పంపుతారు? మిమ్మల్నుకు ఏమిచేశాడు? అని అడుగుతోయాను. వెలుగూరి కృష్ణబ్రహ్మం పీడిని కూడా ఎటుకొంటిరా' అని నా వెంట వచ్చాడు. నేను చిక్కుకుంటా మెట్లమీదుగా ఎదుగెత్తి పోయాను. సత్తెనపల్లి వెళ్ళడానికి బ్రాడీపేటకుండా చెక్‌హౌసు వద్దకు వెళ్ళాను. లారీ ఎక్కి సత్తెనపల్లి వెళ్ళి అత్తగారి ఇంటికి వెళ్ళాను. అత్తగారి భార్య, అల్లుడు, ఇద్దరు కూతుళ్లు ఇంట్లో వున్నారు. ఈముద్దాయిలు నలుగురు దంపతులని నేను చూడని విషయం చెప్పాను. చిన్నకాలులో వారితో పాటు సుమారు 11 గంటలకు శవం వద్దకు వచ్చాము. పోలీసులు, వెంకటప్పయ్య అక్కడ వున్నారు. అర్రాత్రి పోలీసువారికి జరిగిన సంగతులు చెప్పాను. నేను, నాతో వచ్చిన వారు, వెంకటప్పయ్య తెలవారిందాకా ఉన్నాము. ఉదయం శవం పంచాయితీ జరిగింది. అక్కడ కూడా నన్ను అడిగారు. నేను చెప్పాను. తిరిగి ఇంటిమెంటు రికార్డు లేదు. 164 స్టేట్ మెంటు రికార్డు చేశారు."

క్రాస్ పరీక్ష

క్రాస్ పరీక్షకు షేక్ బికారి సమాధానం చెప్పుతూ ఇలా అన్నాడు:

"నేను ఏడు సంవత్సరాల నుంచి అత్తా పార్టీలో ఉన్నాను. అత్తా వారిలో సుమారు వెయ్యి మహమ్మదీయులు వున్నాయి. హుసేన్ కూడా కొంత కాలం అత్తా పార్టీదే. సయ్యద్ హుసేన్, మౌలాలి, ఏ పార్టీలోను ఉన్నవారుకాదు. అత్తా వాట్లలో నేను మహమ్మదీయుల తరపున నాయకుడిని కాదు. అత్తగారి పార్టీలో సమాన నాయకుడు కావు. ఉప నాయకుడు కాని లేదు. పార్టీ పనులను అత్తగారు నాకు అప్పచెప్పరు. పార్టీ వ్యవహారం ఏదైనా షేక్ హుసేన్‌కు పురమాయించుతారు. అత్తగారు గుంటూరులో ఉన్నా. హైదరాబాద్‌లో ఉన్నా పార్టీ వార్తలు హుసేనే తీసికొని వెళ్ళి చెబుతుంటాడు. నేనెప్పుడు చెప్పను, చెప్పను.

"పార్టీ వ్యవహారంగా వచ్చిన నాలుగైదు క్రిమినల్ కేసులలో నేనూ ముద్దాయిగా ఉన్నాను. వెంకటప్పయ్య నాలో రెండు కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. జామీన్ కేసు పెండింగ్‌లో ఉంది. మిగిలిన కేసులు పోయాయి. కృష్ణబ్రహ్మం రుమారుడు పెట్టిన కేసులో నాకు పది రూపాయలు జరిమానా పడింది. అది ధాయ మైంది. మా పార్టీలో 70 మందికి పైగా డాయిస్ కేసు ఉంది. అవతల వార్టా వారిమీద హత్యపడి ఎడలేదు ప్రశాంతంగానే కనుపించాడు. సత్తెనపల్లిలో పోలీసుస్టేషన్ వద్దగానే లారీ వెళ్ళింది. అక్కడ కూడా చెప్పలేదు. ఈ విషయం ప్రాతఃపూర్వకంగా ఇవ్వలేదు ఎవరు వ్రాసికొన్నా సంతకం పెట్టలేదు.

"నేను, వెంకటప్పయ్య, మా పార్టీ ముఖ్యులు నెలరోజు జరిగిన తరువాత సత్తెనపల్లి నుంచి వచ్చి మాకు వ్యక్తిగతమైన విరోధులను కేసులో ఐనాయింపుచేశామన్న మాట నిజం కాదు. వెలుగూరి వెంకటేశ్వర్లు ఆరుసార్లు, ఏడుగంటలప్పుడు సత్తెనపల్లిలో ఉన్నాడేమో నాకు తెలియదు. అది నిజం కాదు. కృష్ణబ్రహ్మం హైదరాబాద్‌లో, వెంకట్రాది జగ్గయ్యపేటలో ఉన్నాడనే మాట నిజం కాదు."

పిటిషనర్ తరపున అడిషనల్ ప్రాసిక్యూటర్ శ్రీ అప్పవూడి రాధాకృష్ణమూర్తి, ముద్దాయిల తరపున న్యాయవాది శ్రీ మంచిన బాపయ్య చౌదరి వాదించారు.

సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో జరిగిన ప్రాసిక్యూషన్ విచారణ మాత్రం ఇంతటితో పూర్తి అయినది.

తిరుపతిలో శ్రీ గిరికి ఘన స్వాగతం

తిరుపతి మే 26—రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేటి ఉదయం మెటుపాళయం నుంచి ప్రత్యేకరైలులో ఇక్కడికు వచ్చినపుడు రైల్వే స్టేషన్ వద్ద ఆయనకు ఘనమైనస్వాగతం లభించింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కందూభాయి దేశాయి, రాష్ట్రపతికి స్వాగతంచెప్పి పూలమాల వేశారు.

రైల్వే స్టేషన్ వద్ద హాజరైన ఇతర ప్రముఖులలో చిత్తూరు జిల్లా కలెక్టర్, తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం చైర్మన్, మాజీ గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రభృతులున్నారు.

అధికార, అనధికార ప్రముఖులను శ్రీ గిరికి పరిచయం చేశారు.

అనంతరం రాష్ట్రపతి తిరుమల కొండ మీదికి వెళ్ళారు. అక్కడి ఆయనకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ రామలింగారాజు, ఎండోమెంట్ కమిషనర్ శ్రీ వాసుదేవరావు, తిరుపతిదేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ తుండ్రమాళి రెడ్డి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

శ్రీ గిరి సరిగమెత్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొన్నారు. దేవాలయం వద్ద శ్రీ గిరి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం చెప్పారు.

ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి దరింపజేసే సంగీత రాష్ట్రపతికి చూపారు. రిక్త ప్రసాదాలు అందజేశారు.

మనీలాలో కొమింటాంగ్ దౌత్య కార్యాలయంపై బాంబు ప్రయోగం

తైపే, మే 26 — ఫిలిప్పైన్స్ రాజధాని మనీలాలోని తమ రాయబార కార్యాలయంపైన గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు పిన్న బాంబు విసిరారని, ఫలితంగా కార్యాలయం కిటికీలు, సామాగ్రి ధ్వంసమైనవని కొమింటాంగ్ చైనా నేడు ప్రకటించింది.

ఫిలిప్పైన్స్ ప్రభుత్వానికి ఈ విషయమై విరసన లిఖితమిచ్చినట్టు ప్రకటించింది.

వర్గీకృత ప్రకటన

ప్రెయినింగు

ఏలూరువాడ కో-ఆపరేటివ్ ప్రెయినింగు సెంటరు లిమిటెడ్, ఏలూరువాడ-3

పై కిణ కేంద్రములో 1970-71 సంవత్సరమునకు శిక్షణ తరగతులు వి. 1.7.70 నుంచి ప్రారంభమగును. శిక్షణ కాలము 11 నెలలు. శిక్షణ తరగతులలో చేరగోరువారు ఈ కేంద్రము నుండి పొందబడిన అప్లికేషనులలో 0-6.70 తేదీలోగా ఈ క్రింద పేర్కొనబడిన చిరునామాకు చేరునట్లు పంపుకొనవలయును.

అర్హతలు : ఎస్. ఎస్. ఎల్. సి. లేదా మెట్రిక్యులేషను లేదా 11 వ తరగతి ఉత్తీర్ణులయిన వారు మాత్రము మరియు ఉన్నత విద్యార్హతలు కలిగియున్నవారు మరియు కో-ఆపరేటివ్ సంఘములలోగాని కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులోగాని కనీసము 3 సంవత్సరములు తక్కువ గాకుండా పరుగున సర్వీసు కలిగియుండి ఆంధ్రప్రదేశ్ స్టేటు కో-ఆపరేటివ్ యూనియన్, హైదరాబాద్ వారిచే కనీస విద్యార్హతల నుండి మినహాయింపబడిన వారు దీని కొరకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

1970 జూలై నెల 1 వ తారీఖునకు 16 సంవత్సరములు వయస్సు నిండియుండవలయును.

ఈ శిక్షణ కేంద్రంలో ప్రవేశించుటకు కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల పరిధిలోని కృష్ణా గుంటూరు, నెల్లూరు జిల్లాలు మరియు పశ్చిమ గోదావరిజిల్లాలోని ఏలూరు, తాలూకా వారికి మాత్రమే అర్హతకలదు.

1970-71 సంవత్సరములో ఈ శిక్షణ కేంద్రమునందు శిక్షణ పొందు వారికి ఏ విధమైన ప్రభుత్వ స్టైపెండు ఇవ్వబడదు.

అప్పు దరఖాస్తు ఫారములు ఈ క్రింది వారి నుండి పోస్టు ద్వారా వి. 3-20లు చెల్లించినగాని లేక ప్రతి రోజు ఉదయము 11 గంటల నుంచి సాయంత్రము 5 గంటల వరకు స్వయముగా ఆఫీసులో రు. 3/-లు చెల్లించగాని పొందవచ్చును.

పోస్టలు ఆర్డరుగాని, చెక్కులుగాని అంగీకరించబడవు.

ఎస్. వీరేశ్వరశర్మ బి.ఎ.
డిప్యూటీ రిజిస్ట్రారు, ప్రిన్సిపాల్.

జోర్డాన్ సైనికులపై ఇజ్రాయెల్ రాకెట్ల దాడి

లెబనాన్‌పైకూడా షెల్ అవీవ్ "సరికొత్త దురాక్రమణ" జరిపినట్టు ప్రకటన

అమ్మాన్, మే 26—

దక్షిణ జోర్డాన్ లోయలో జోర్డాన్ సైనికులతో జరిగిన కాల్పులలో ఇజ్రాయెల్ సేనలు శత్రుపక్షంపై రాకెట్లు వినియోగించాయని సైనికాధికారి ఒకరు తెలిపారు.

ఈ పోరు నిన్న భారత కాలమానం ప్రకారం ఎనిమిదింటకు జరిగింది.

సూయిమా ప్రాంతంలో జోర్డాన్ సైనికులపై ఇజ్రాయెల్ సైనికులు టాంకులనుంచి కాల్పులు నాగించారు.

ఆ తరువాత అదే ప్రాంతంపై ఇజ్రాయెల్ సైనికులు రాకెట్లు శతఘ్నులు ప్రయోగించారు

అయితే జోర్డాన్ సైనికులు కూడా శతఘ్నులతో ఎదురు కాల్పులు సాగించాయని. ఇలా పరస్పరం కాల్పులు గంటా 15 నిమిషాలు సాగాయని అధికారులు చెప్పారు.

ఈ కాల్పులలో వాలస్తీనా గెరిల్లాలు కూడా పాల్గొన్నారు.

యిరోసీ అనేచోట దాడి జరిపిన్నట్టు ఇజ్రాయెల్ సాయుధ దళాలను అరబ్ గెరిల్లాలు అడ్డుకుంటున్నారని, ఘర్షణలు ఇంకా సాగుతూనే వున్నాయని పాలస్తీనా సాయుధ పోరాటసంఘం ప్రతినిధి చెప్పారు.

లెబనాన్ సరిహద్దు వద్ద ఇజ్రాయెల్ దాడి

విమాన శతఘ్నుల దళాలు అండగా ఇజ్రాయెల్ సాయుధ దళమొకటి దక్షిణ లెబనాన్ సరిహద్దు మీదుగా దాడులు సాగించినట్లు లెబనాన్ సైనికాధికారి ప్రకటించారు.

"ఇది లెబనాన్ పై ఇజ్రాయెల్ తలపెట్టిన సరికొత్త దురాక్రమణ" అని ప్రభుత్వ ప్రకటనలో వుంది.

లెబనాన్ సరిహద్దు విభాగమందు లెబనాన్ సైనికులకు కాల్పులు ప్రారంభించారని, వాటిని ఇజ్రాయెల్ గస్తీదళం నిలదీసిందని ఇజ్రాయెల్ రేడియోలో ప్రకటించారు.

సూయెజ్ కాల్వ దాటి దాడి జరిపిన ఈజిప్టు గస్తీదళం

కైరో, మే 26 — నిన్న రాత్రి ఒక ఈజిప్టు సైనిక గస్తీదళం సూయెజ్ కాల్వ దాటి, ఒక ప్రాంతంలో ఇజ్రాయెల్ సాయుధ శిబిరాలు నాల్గింటిని చుట్టుముట్టి నాశనం చేసినట్టు సైనికాధికారి ఒకరు తెలిపారు.

శిబిరాలలో వున్నవారు ఎవరోవదిలి పోయారా, గాయపడిరా అనేది జరిగిందట.

దాడి జరిపిన గస్తీదళం క్షేమంగా తిరిగి తన స్థావరానికి చేరుకున్నట్ట.

"మస్కారెన్‌హాస్ విడుదల కాలేదు"

శ్రీ సుధీర్ పాండ్యే వివరణ

బొంబాయి, మే 26—లిబ్బీ జైలులో వున్న గోవా స్వాతంత్ర్యోద్యమ నాయకుడు డాక్టర్ మస్కారెన్‌హాస్‌కి విడుదల కోసం ప్రయత్నించినట్టు ప్రచార కార్యదర్శి శ్రీ సుధీర్ పాండ్యే చెప్పారు.

లిబ్బనీ జైలు తరఫున ఒక కమిటీలో "డాక్టర్ మస్కారెన్‌హాస్ విడుదల కాలేదు" అని వున్నట్టు తెలిసిన చెప్పారు అయిన విడుదల పొందినట్టు వచ్చిన వదంతులు నిజం కాదని అయిన అన్నారు.

జనకాంగ్రెసుకు, కొత్త కాంగ్రెస్‌లకు సద్ధాంత సామ్యం

శ్రీ జగన్నాథరావు వివరణ

కలకత్తా మే 26 ఒరిస్సాలో స్వతంత్ర పార్టీ నాయకత్వానగల మంత్రిమండలి మంత్రి వర్గంలోని భాగస్వామ్య పార్టీ జన కాంగ్రెసు. అధికార కాంగ్రెసుకు మధ్య సిద్ధాంత పరమైన సామ్యం వున్నదని కేంద్ర మంత్రి శ్రీ జగన్నాథరావు అన్నారు.

జన కాంగ్రెస్ నాయకులలో చర్చలు జరపడానికి కొత్త కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ప్రతినిధిగా భువనేశ్వర్ వెళ్ళి తిరిగి ఢిల్లీ వెడుతున్న శ్రీ రావు డమ్ డమ్ విమానాశ్రయంవద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీలో జన కాంగ్రెస్ విలీనీకరణ విషయం ప్రస్తావించి జన కాంగ్రెస్ తమ భవిష్యత్తును గురించి ఇంకా నిర్ణయించుకోవలసి వున్నదని చెప్పాడు.

శ్రీ కృపానిధి మృతికి బెంగుళూరు ప్రెస్‌క్లబ్ సంతాప ప్రకటన

బెంగుళూరు, మే 26 — మైసూరు రాష్ట్రానికి చెందిన ఇరువురు ప్రముఖ జర్నలిస్టులు శ్రీయుతులు పి. ఆర్. రామయ్య, జి. పి. కృపానిధి మృతి పట్ల బెంగుళూరు ప్రెస్ క్లబ్బు సంతాపం ప్రకటించింది.

వీరి ఇరువురి మృతి వల్ల జర్నలిజం గొప్ప రత్నాలను కోల్పోయింది. స్వాతంత్ర్యోద్యమ కాలంలో వీరు చేసిన సేవ అపారమైనదని ప్రెస్ క్లబ్బు తీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీ కృపానిధి మృతి పట్ల సంతాపం వ్యక్తపరుస్తూ ఎతిఉక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజలింగప్ప సందేశం పంపారు.

ఉమళనాడు సహకార భూమి అభివృద్ధి బ్యాంకి తన డిబెంచర్లను 1 కోట్ల వరకు పెంచడానికి అనుమతి పొందినట్టు మద్రాసు వార్త.

శ్రీ మృత శరీరం

బొంబాయి సబర్బన్ రైలు పైచోరీ

బొంబాయి, మే 6— నిన్నరాత్రి సబర్బన్ రైలులో కనిపించిన తలలేని స్త్రీ మృత శరీరం ఎవరిదో కనుగొనడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

రైలు పిట్టలో వదిలివేయబడిన ఒక ట్రంకుపెట్టెలో ఈ మృత శరీరం ముక్కలు ముక్కలుగా వున్నది.

ఎవరో యువతిని ఉంచి, తల తీసివేసి మొండెం నరికి పెట్టెలోపెట్టి వుంచారని అనుమానించి బయటపడుతున్నది.

"ఆఫ్ఘాన్ కార్యదర్శి హత్య చర్చ"

శ్రీ కమలాపతి త్రిపాఠి సలహా

ఢిల్లీ, మే 28— పరస్పర ఆరోపణలు, కలహాలతో కాలం గడుపుతూ వుంటే వాళ్ళు ఓడిపోతారు తప్పదు కనుక క్రమశిక్షణతో మెలగవలసినదిగా ఉత్తరప్రదేశ్ అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి పార్టీ కార్యకర్తలకు సూచించాడు.

సైనిక భవనపై కాంగ్రెస్ కార్యకర్తళ సమక్షంలో ప

బాపట్ల కాలేజి కోసం కొంత అటవీ భూమి

ఇవ్వడానికి రాష్ట్ర మంత్రి అంగీకారం

శ్రీ సూర్యనారాయణరాజుకు పౌర సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బాపట్ల, మే 26—

స్థానిక కళాశాల ఉపయోగం కోసం దానిని ఆనుకొని వున్న 99 ఎకరాల అటవీ భూమిలో కొంత కేటాయించడానికి నిన్న ఇక్కడ మంత్రి రాజా సాగి సూర్యనారాయణరాజు అంగీకరించారు.

భారీగా వున్న పారెస్టు డిపార్టుమెంటువారి భూమిని కళాశాల హాస్టల్సు మొదలయినవాటి నిర్మాణం కనీసం ఇవ్వమని గత ఆరేళ్లుగా కోరుతున్న వ్యవహారాన్ని మంత్రి స్వయంగా చూశారు.

మంత్రి సూర్యనారాయణరాజు గౌరవార్థం కాలేజి ఆవరణంలో కళాశాల అధ్యక్షులు డాక్టరు యార్లగడ్డ కృష్ణమూర్తి ఆధ్వర్యాన విందు జరిగినది. కళాశాల క్యాబినెట్ శ్రీ అడబాల రంగనాయకులు వందన సమర్పణం కావించారు.

పౌరసన్మానం

గాంధీ పార్కులో జరిగిన పౌరసన్మాన సభలో మాట్లాడుతూ, బాపట్ల సముద్రపు తీరాన అటవీ శాఖ ఆధీనంలోగల ఐదు టూమి అదిపుడుకు కాక సాగుకు వీలైవున్నందున, పేదలకు పంచే ఏర్పాట్లు చేయవలసినదిగా శాసన సభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు కోరారు.

మంత్రికి సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ, బాపట్ల పట్టణానికి అత్యంత అవశ్యకమైన మంచినీటి పథకాన్ని చేపట్టడానికి కావలసిన అమలు జరిపేటట్లు ప్రభుత్వం శ్రద్ధ వహించవలసినది. బాపట్ల సమీపంలోగల సూర్యలంక పడవులరేవు నిర్మాణం చేయించవలసినది. పేదవారికి అటవీ బంజరులను నామమాత్రం ఎంచి పెట్టవలసినది మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ యడవల్లి సూర్యనారాయణ అభ్యర్థించారు.

సన్మానానికి కృతజ్ఞతలను తెలుపుతూ మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు మునిసిపల్ కౌన్సిల్‌వారు కోరిన కోర్కెలు న్యాయమైనవి కనుక శక్తివంచనలేక ప్రయత్నించగలమని అన్నారు.

కార్యకర్తల సమావేశం

ప్రజాబాహుళ్యంలో అవగాహన అంతరించి, అవిచిత అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో దేశాన్ని ఇంతకాలంగా పాలించిన ఏకైక జాతీయ పార్టీ కాంగ్రెసు చీలడంవల్ల దేశ భద్రతకు అంధకారమయమవకుండ తమ తీవ్రమైన ఆందోళనను రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో వ్యక్తపరచారు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. ఎల్. సుందరరావు మంత్రిని పరిచయంచేస్తూ, శ్రీ రాజు వంటి కాంగ్రెసు నాయకులు, నిస్వార్థపరులు నేడు దేశానికి అవసరమన్నారు.

కర్లపాలెంలో సభ

సాధ్యమైనంత త్వరలోనే వీలున్నంత ఎక్కువ భూమిని పేదరైతాంగం పరం చేయడమే ప్రభుత్వం లక్ష్యమని, అందుకు కింద నూటికి 33 వంతులు వుండడం ప్రభుత్వం కర్తవ్యమని మొన్న కర్లపాలెంలో జరిగిన సభలో మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు అన్నారు.

సభకు శ్రీ పి. ఎల్. సుందరరావు అధ్యక్షత వహించారు.

ఎన్నికలు, ఆంధ్ర సొసైటీలకు చెందిన 267 మంది వ్యక్తులకు 482 ఎకరాల భూమికి వ్యక్తిగత పట్టాలను మంత్రి బహూకరించారు.

బాపట్ల తహశీల్దారు శ్రీ పి. కమల్‌దాస్ ఈ సంవత్సరంలో 1,700 మందికి ఈ తాలూకాలో నాలుగు వేల ఎకరాల భూమిని పంచినట్లు చెప్పారు.

మంత్రి గణపవరం, పులుగువారిపాలెం, తవిశి గ్రామాలలో జరిగిన రైతు సభలలో కూడా ఉపన్యసించారు.

నిజాంపట్నం ప్రాంతంలో వీడుగా పడివున్న అటవీ శాఖ భూములను ఆయన స్వయంగా పరిశీలించారు.

మంత్రి తుమ్మలపల్లి, భీమవరం సందర్శించి కాంగ్రెసు కార్యకర్తల సభలో ఉపన్యసించారు. భీమవరంలో ఇంతవరకు ఎరగనిదిగా ఉరేగింపు విందు చేశారు.

మంత్రి మంతెనవారిపాలెం సందర్శించి కీర్తిశేషులైన శ్రీ మంతెన వెంకటరాజు బిడుబాన్ని పరామర్శించారు.

నిడదవోలులో విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగుల సమ్మె కొనసాగింపు

నిడదవోలు, మే 26— ఈనెల 23 వ తేదీ నుంచి నిరవధికంగా ప్రారంభించిన సమ్మెను నిడదవోలులోని విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగులు ప్రశాంతంగా కొనసాగిస్తున్నారు.

విద్యుచ్ఛక్తి సంస్థలో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు ఆర్కెంటెండ్లు, డ్రాఫ్టుమన్లు, గుమస్తాలు, ట్రేసర్లు క్లినర్లు, ఫ్యూజులు, కంటింజెంటులస్కర్లు కూడా నిన్నటి నుంచి సమ్మెలో పాల్గొన్నారు.

మంటాడలో గీతామందిరం

మంటాడ, మే 26 — కృష్ణా జిల్లా మంటాడలో భగవద్గీతా భక్త సమాజం వారు గీతా మందిరం నిర్మాణానికి కార్యక్రమాలను చురుకుగా సాగిస్తున్నారు.

దీనికై ఎది సెంట్ల భూమిని తీసికొని ఇటీవలే రిజిస్టరు చేయించారు.

హిందూపురం : విజయవాడకు చెందిన "హరికథావతంస" శ్రీ గిడుతూరి శ్రీనివాస భాగవతారు ఇక్కడ పది రోజుల పాటు మహాభారతం హరికథా రూపంలో గానం చేశారు. చివరిరోజున భాగవతారును మూతన వస్త్రాలతో, కానుకలతో సన్మానించారు.

ఐ. ఆర్. 8 వరి వంగడంవేసి, ఎకరాకు 62 బస్తాలు పండించిన సామర్లకోట రైతు శ్రీ పి. గంగరాజుకు పవర్ స్ప్రేయర్ బహూకరిస్తున్న వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డి

ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు నగదు బహుమతి పథకం

—పునరుద్ధరణకై కాకినాడలో సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కాకినాడ, మే 26—

ఏకగ్రీవంగా ఎన్నికయిన పంచాయతీలకు నగదును బహూకరించే పథకాన్ని పునరుద్ధరించవలసినదిగా ప్రభుత్వానికి సూచిస్తూ మొన్న ఇక్కడ జరిగిన ఒక సభలో తీర్మానించారు.

కాకినాడ తాలూకా సన్నకారు రైతులు, పేద వృత్తుల ప్రజల సంఘం సర్వసభ్య సమావేశం ఇక్కడి జిల్లా కాంగ్రెసు భవనంలో సంఘం ప్రెసిడెంటు శ్రీ రావుల సత్యం అధ్యక్షత జరిగినది.

సూటికి 90 మంది నివసిస్తున్న పంచాయతీల ఏకగ్రీవ ఎన్నికకు పంచాయతీలకు నగదు బహుమతి కింద రు. 210 లక్షలను చెల్లించడం గ్రామాల శ్రేయస్సు దృష్ట్యా పెద్ద మొత్తం కాదని, ఆ ఖర్చుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేనడం భావ్యం కాదని, ఆ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టవలెనని వారు వివరించారు.

భూమి లేని హరిజనులకు, షెడ్యూల్డు జాతులకు, పేద ప్రజానీకానికి 1970 ఉగాది పండుగ లోపుగానే బంజరు భూములను పంపిణీచేయడం ఏరియా కమిటీల ద్వారా పూర్తిచేయగలమని బొందాయి కాంగ్రెసు పేదల ముఖ్యమంత్రి ప్రకటనచేసి, ఇంతవరకు ఆ విషయంలో చర్యలు తీసికొనకపోవడం వల్ల ఈ సంఘంవారు తమ విచారాన్ని వెలిబుచ్చారు.

కడచిన నవంబరు ఏడవ తేదీ తుపానుకు గురయిన వారికి కేంద్ర ప్రభుత్వం వారు ఉభయ గోదావరి జిల్లాలకు ఇచ్చిన రు. 18 లక్షలలో తూర్పు గోదావరి జిల్లాకు 1970 మార్చి వరకు రు. 4,54,20,000లు మాత్రం అందినవని, అందులో ఏప్రిల్ చివరి నాటికి రు. 2.78 లక్షలు ఖర్చు అయాయని, కేంద్ర ప్రభుత్వంవారు సహాయంగా ఇచ్చిన మొత్తాన్ని ఇంకా తేకపోవడమేకాక రాష్ట్ర ప్రభుత్వం వారి తరఫున ఎట్టి మొత్తాన్ని తుపాను బాధితులకు వినియోగించ లేదని వారు విమర్శిస్తూ కనీసం కేంద్ర ప్రభుత్వం వారు ఇచ్చిన మొత్తాలను అయినా తుపాను బాధిత ప్రజలకై వినియోగించ వలసిదిగా రాష్ట్ర ప్రభుత్వంవారిని కోరుతున్నారు.

ఈ కింది విధంగా ఈ సంఘం కార్యవర్గాన్ని తిరిగి ఎన్నుకున్నారు: వైస్ - ప్రెసిడెంటు: శ్రీ పిల్లి నారాయణమూర్తి. కోశాధికారి : శ్రీ బోగిరెడ్డి రామకృష్ణ.

రాజోలు సమితిలో అరు పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు

మొత్తం 355 సీట్లకు 1004 నామినేషన్ల దాఖలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, మే 26— తూర్పు గోదావరి జిల్లా రాజోలు సమితిలోగల 37 గ్రామాలలో 355 మంది సభ్యులు ఎన్నిక కావలసి వున్నది. ఇందుకై మొన్న 1004 మంది సభ్యులు నామినేషన్లను దాఖలు చేశారు.

పాలగుమ్మి గ్రామంలో ఏడుగురు, చింతలపల్లిలో 11 మంది, ఇరుసుమండలో ఏడు సీట్లకు, పల్లిపాలెంలో తొమ్మిదిసీట్లకు, అప్పనరాముని లంకలో తొమ్మిది సీట్లకు, గుడిమూలలో ఏడుసీట్లకు ఒక్కొక్కరే నామినేషన్లను దాఖలు చేసినందున ఈ ఆరు గ్రామాలలోను ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటన జరుగుతుంది.

మిగిలిన గ్రామాలలో తీవ్రమైన పోటీ జరుగుతున్నది.

రాజోలులో 13 సీట్లకు 68 మంది నామినేషన్లను దాఖలు చేశారు.

చింతలపూడి

చింతలపూడి, మే 26—పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి పంచాయతీలోని 13 సీట్లకు 63 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

సత్యవేడు సమితి

కాళహస్తి, మే 26—చిత్తూరు జిల్లా సత్యవేడు సమితిలోని 52 పంచాయతీలలోని 332 నియోజకవర్గాలలో 33,888 మంది ఓటర్లు పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలలో పాల్గొనడానికి 22 వ తేదీ నామినేషన్లు దాఖలు చేయడం జరిగినది.

సింగరేణి బొగ్గుగని కార్మికులచే ధరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మే 26 — సింగరేణి కాలరీస్‌కి చెందిన 200 మంది కార్మికులు నిన్న ఉదయం ప్రావిడెంట్ ఫండ్ రీజియనల్ కమిషనర్ కార్యాలయం ముందు ధరణ ప్రారంభించారు.

తమ ప్రావిడెంట్ ఫండ్ మొత్తం నుంచి తమకు అప్పు లివ్వాలని ఈ కార్మికులు దరఖాస్తులు పెట్టుకొగా, ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వాటిని తిరస్కరించారని, అప్పులు తీసుకోవడానికి కార్మికులు చూపిన రుణపత్రాలు, అసలు పత్రాలు కావని, వాటిపై వున్న సంతకాలు, స్టాంపులు నకిలీ స్వభావం కలిగి వున్నాయని కమిషనర్ అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

సింగరేణి బొగ్గుగనుల కార్మికుల సంఘం కార్యదర్శి శ్రీ కొదురయ్య ఈ ధరణకు నాయకత్వం వహించారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నిక

తెలంగాణావాదుల సవాల్‌ను ఎదుర్కొనాలని శ్రీ నరసారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 26— రాష్ట్ర శాసన సభకు ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి జూన్ 1 వ తేదీన జరగనున్న ఉప ఎన్నిక జరుగనున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి, రాష్ట్ర మంత్రులు పాదయాత్ర చేయనున్నారు.

నిన్న గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని తీసికొన్నారు.

ప్రత్యేక తెలంగాణావాదులనుంచి సవాలు ఎదుర్కొనవలసిన దృష్ట్యా ఈ నియోజకవర్గంలోని ప్రతి ఓటరును సమీకరించే కమిటీలు ఇంటింటికి ప్రచారం జరపాలని ఈ సమావేశం నిర్ణయించింది.

శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమితి ప్రాతినిధ్యం వహిస్తున్న పిచ్చన్నకర శక్తుల సవాలును ఎదుర్కొనాలని కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు.

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘాల సభ

హైదరాబాద్, మే 26 — అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల యూనియన్ (3 వ క్లాస్) అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల యూనియన్ - (రైన్‌స్ట్రాఫ్, నాలుగు తరగతి) ఆంధ్ర సర్కిల్ సంయుక్త మహాసభలు కాకినాడలో జూన్ నాలుగు నుంచి ఏడు వరకు జరుగుతాయి.

మాజీ రక్షణ మంత్రి, పార్లమెంట్ సభ్యులు శ్రీ వి. కె. కృష్ణమేనన్ ఈ మహాసభలను ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సభలు కాకినాడ ప్రభుత్వ కళాశాల ఆవరణలో జరుగుతాయి.

కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య మహాసభలో ప్రసంగించడానికి అంగీకరించారు.

బాపట్లలో సినీ థియేటరుకు ప్రారంభోత్సవం

బాపట్ల, మే 26 — పట్టణంలో మూడవ సినిమా హాలుగా పునర్నిర్మించిన శ్రీ మారుతి రామ థియేటరుకు మొన్న మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ యడవల్లి సూర్యనారాయణ ప్రారంభోత్సవం కావించారు.

"అలీబాబా నలభై దొంగలు" చిత్రాన్ని ఆయన భార్య శ్రీమతి యడవల్లి కామేశ్వరమ్మ ప్రొజెక్టరు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.

థియేటరు యజమాని శ్రీ కరిదిండి నరసింహరాజు అహూతులకు స్వాగతం పలికారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, మే 26—

వెండి 1 కిలోగ్రాము	495.00
10 గ్రాములు	5.00

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	520.00
పాలకొల్లులో	470.00
అమలాపురంలో	450.00

ధాన్యం (కొత్తది)

అక్కుల్లు 75 కి. గ్రా.	40.00
నెంబర్లు	—

బియ్యం

అక్కుల్లు (కొత్తది) 100 కి. గ్రా	86.00
నెంబర్లు (పాతది)	136.00

అపరాలు

కందులు	117.00
మినుములు	116.00
పెసలు	115.00
శనగలు	105.00
వేడుశనగకాయ	156.00
వేడుశనగ పప్పు	250.00
వేడుశనగ నూనె	522.50

మద్రాసు మార్కెట్టు ఓపెనింగ్

మద్రాసు, — 26 —

వేడుశనగపప్పు	193.00
వేడుశనగ నూనె	495.00
వేడుశనగ పిండి	47.50
ఆముదం నూనె	330.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మే 26— శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్‌కో వారి వద్దనేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి పోస్ట్ నెం. (43989).

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	86.00	88.00
దప్తి జొన్నలు	58.00	60.00
పచ్చ జొన్నలు	60.00	64.00
పసుపు	370.00	375.00
కరదులు	120.00	125.00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	110.00	115.00
పెసలు	115.00	120.00
మినుములు	116.00	120.00
శనగలు	108.00	110.00
ఉలవలు	45.00	46.00
బెల్లం	35.00	55.00
నల్లలు	58.00	61.00
తైదులు	44.00	48.00

వివాహ మహోత్సవాలు

ఉయ్యూరు, మే 26— స్థానిక ప్రముఖులు డాక్టరు మిక్కిలినేని నాంబశివరావు జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి రామప్రసాద్‌కు తమకు తాలూకా మోర్లకు చెందిన ప్రముఖులు శ్రీ కంటిపూడి పెదరామయ్యకుమార్తె సౌభాగ్యవతి లక్ష్మీదేవికి మొన్న కన్యాదాత స్వగృహంలో వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగినది. శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ మొదలయిన ప్రముఖులు అధికారులు అనధికారులు అనేక మంది హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

ఉయ్యూరు, మే 26— గండిగుంటకు చెందిన ప్రముఖులు శ్రీ నాదెళ్ళ వెంకట్రామయ్య మనుమడు శ్రీ చెరుకూరి శీతారామయ్య జ్యేష్ఠపుత్రుడు చిరంజీవి హరభక్తేశ్వరరావుకు విజయవాడకు చెందిన శ్రీ దండమూడి రాజగోపాల్ ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి విజయలక్ష్మికి మొన్న విజయవాడ ఫిలిం చాంబర్‌లో వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

పిఠాపునంలో మే 26— ఇక్కడి హిందూ స్టాన్ షిప్‌యార్డు చీఫ్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ పి. ఎస్. ప్రకాశరావు పుత్రిక సౌభాగ్యవతి వెంకటరత్నానికి, శ్రీ వేదుల రామమూర్తి పంచమ పుత్రుడు చిరంజీవి గౌరీశంకరరావుకు 19 వ తేదీ రాత్రి కన్యాదాత గృహంలో వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగింది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

తెనాలి, మే 26— శ్రీ కోగంటి సాంబశివరావు చౌదరి కృతి పుత్రుడు చిరంజీవి కాయి వరప్రసాదబాబుకు, బొబ్బర్లంకకు చెందిన శ్రీయలవర్తి కృష్ణయ్య ద్వితీయ కుమార్తె సౌభాగ్యవతి ధనలక్ష్మికి కన్యాదాత స్వగృహంలో మొన్న వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగినది.

* * *

కోరుకొండ, మే 26— గోకవరానికి చెందిన ప్రముఖులు శ్రీ దాసరి కాళీ విశ్వనాథం జ్యేష్ఠ కుమారుడు చిరంజీవి వెంకటేశ్వరరావుకు కాకినాడ తాలూకా విజయరాయుడుపాలెం ప్రముఖులు శ్రీ నల్లా కృష్ణారావు కుమార్తె సౌభాగ్యవతి వెంకటరత్నానికి 18 వ తేదీన కన్యాదాత ఇంట వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిగినది. పలువురు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

కోరుకొండ, మే 26 — శ్రీరంగపట్నం ప్రముఖులు శ్రీ అత్తిరి వేంకటరత్నం కుమారుడు చిరంజీవి రామకృష్ణకు పెద్దాపురం తాలూకా గోనేడకు చెందిన ప్రముఖులు కీర్తిశేషులు శ్రీ నీలం చెంకట నాయ్యు తృతీయ కుమార్తె సౌభాగ్యవతి వేంకటసుబ్బలక్ష్మికి 18 వ తేదీన వైభవోపేతంగా కన్యాదాత ఇంట వివాహ మహోత్సవం జరిగినది. పలువురు ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

కోరుకొండ, మే 26—తంటికొండకు చెందిన ప్రముఖ భూస్వామి శ్రీ బద్దిరెడ్డి వీరభద్రయ్య జ్యేష్ఠ కుమార్తె సౌభాగ్యవతి వేంకయ్యమ్మకు పిఠాపురం తాలూకా గోనేడకు చెందిన భూస్వామి శ్రీ నీలం రామన్న సోదరుడు చిరంజీవి వేంకటసూర్యనారాయణమూర్తికి 23వ తేదీ తెల్లవారఝామున వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పలువురు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

నెలకు రు. 10 ల వాయిదాపై

అన్ వరల్ సాండర్సు ట్రాన్సిస్టర్ (జపాన్ మేడ్) డబుల్‌స్పీకర్ 3 బాండ్స్, 8 ట్రాన్సిస్టరు నైట్ లాంప్‌తో పిట్ చేయబడిన ట్రాన్సిస్టరు ప్రతి సంవత్సరమునకు, నగరమునకు పంపబడును. ఇండియాదారు రు.300/. ఆర్డరు ఇంగ్లీషులో పంపండి.

Allied Trading Agencies, (A.J) P. B. No. 2123, Delhi-7.

ఆకాశవాణి

గురువారం మే, 28

విజయవాడ

(మీ 357.1 840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6—10 భక్తిరంజని, 6—40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తి ముక్తావళి, 6—50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8—30 జి. రాజరత్నం మ॥ 11.45 చిత్రతరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1—00 జి. రాజరత్నం, 1—30 ఆంగ్లంలో వార్తలు, 1.40 పసిడి పంటలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామలక్ష్మి, 6.25 వ్యవసాయదారులకు, 6.30 చిత్రతరంగిణి 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 లలిత సంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 లలితసంగీతం, 9.30 అఖిలభారత నాటక కార్యక్రమం, 10.35 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.25 వందేమాతరం, 6.30 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 8.15 ఆంగ్లంలోవార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 సి. వరలక్ష్మి 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, 2.00 వాతావరణ సూచన, 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6.30 బాలవిహార్, 7.00 తెలుగులోవార్తలు, 7.15 పురాణ కాలక్షేపం 7.30 లలితసంగీతం 8.00 మీకుకోరిక పాటలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 పట్టణాభివృద్ధి యంత్రణపై కార్యక్రమం, 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1065) కిలోహెర్జ్

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లములోవార్తలు, 6.45 సుగంధసంగీతం, 2.00 శాస్త్రీయసంగీత్ 2.10 ఉర్దూలోవార్తలు, 8.45 హిందీలో వార్తలు, 9.00 చిత్రపట్నే, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం, 7.15 తమిళంలో వార్తలు, 8.45 చిత్రగానం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.00 గాత్రం, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, సా॥ 5.30 సంగీతపాఠం, 6.00 కార్యక్రమ వివరణ, 7.30 వ్యవసాయదారులకు, 8.00 పి. ఎస్. నారాయణస్వామి, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 8.00 హిందీలో వార్తలు 8.15 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 కార్యక్రమవివరణ, 7.00 తెలుగులోవార్తలు, 7.15 చిత్రగానం, 9.00 ఆంగ్లంలో వార్తలు 10.35 ఆంగ్లంలో వార్తలు, 11.05 ప్రసారసమాప్తి

ఎగో

ఎక్కువ బలమైన కోసం

ప్రీమియర్ డాడ్జ్/ఫార్గో

అన్నివిధముల శ్రేష్ఠమైనది

- ఎక్కువ శక్తివంతముగా, తక్కువ ఖర్చుతో పనిచేయునట్లుగా 120/H.P. డీసెల్ ఎంజిను,
- దృఢముకొరకు, నమ్మకంగా పనిచేయటానికి ముందు వెనుకల రాకర్ స్టాండర్డ్ ఏక్సిల్స్,
- 4191 మి మీ. వ్హీలు బేస్‌ను కలిగిన దృఢమైన చేసిస్‌ను కలిగి
- జి. వి. డబ్ల్యు 11793 కి.గ్రా. ఎక్కువ బరువును మోయగలుగును.

PAL

(ది ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, బొంబాయి-70 న్యూఢిల్లీ • నాగపూర్ • హైదరాబాద్ • లక్ష్మీబాబాద్ • కలకత్తా)

SISTA'S-PAL

డాడ్జి డీలర్లు : మెస్సర్స్ బెజవాడ మోటారు స్టోర్సు, విజయవాడ - 2.

ఫార్గో డీలర్లు : మెస్సర్సు సుందరం మోటార్స్ (ప్రై.) లిమిటెడ్. మద్రాసు, బె

జాతీయ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

సేట్ బ్యాంక్ పోలీసు జట్ల మధ్య మ్యాచ్ డ్రా

ఎవరు ఒక్క గోల్ కూడా చేయని స్థితి

హైదరాబాద్ మే 26 — నిజాం గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ మొదటి రౌండ్ మ్యాచిలో సేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ జట్టుకు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ జట్టుకు మధ్య జరిగిన మ్యాచి డ్రాగా అంతమయింది.

ఉభయ జట్లలో ఒక్క గోల్ కూడా చేయలేకపోయిన మ్యాచ్ ఇన్నింగ్స్ లో లేకపోయినట్టికి ఆట ఉత్సాహభరితంగా వుంది. సేట్ బ్యాంక్ జట్టు చొరవతూసి వుట్టికి గోల్ కొట్టలేకపోయింది. ఆ జట్టు [illegible] ఇబ్బందులు పడ్డాయి. వంతంగా ఆడివుంటే వారికి విజయం లభించే అవకాశంవుండేది.

ఈ మ్యాచి తిరిగి బుధవారంనాడు జరుగుతుంది.

హాకీ లీగ్ టోర్నమెంట్స్

హైదరాబాద్. మే 26 — ఇక్కడి ఉస్మానియా గ్రౌండ్స్‌లో అల్డనెస్స్ కోల్ట్సు జట్టుకు సికిందరాబాద్ రోవర్స్ జట్టుకు మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా అంతమయింది.

ఉభయ జట్లు చెరొక గోల్ చేశాయి.

రోవర్స్. జట్టుకు చెందిన అవుటైడ్ రైట్ శ్రీ సిద్దిక్ అట రెండవ అర్ధభాగం 15వ నిమిషంలో గోల్ చేయగా కోల్ట్స్ జట్టులోని లెఫ్ట్ బ్యాక్ రేసన్ తమ జట్టుకు గోల్ వారించాడు.

నవ భారతి
గురుకుల లము
రాజమండ్రి 2
[illegible] 1940 : ప్రవేశం: 3-6-70
[illegible] 6 నుండి 10 వ తరగతి వరకు.
[illegible] కలిగిన హైస్కూలు.
[illegible] వాతావరణములో అన్ని సదుపాయములతో స్థిరముగనిర్వాహం చేయబడ్డ వసతి నివిద్యాలయము. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
[illegible] కరస్పాండెంటు.

కలర్ లేబొరేటరీ
ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా
ఫోన్ నెం: స్టుడియో: 3799 లాబ్: 6199
వీరన్న స్టుడియో
గవర్నరుపేట * * విజయవాడ-2
అతివర్షి సంతోష పూర్వకముగా ప్రకటించుచున్నాము.
కలర్ ఫిల్మ్, డెవలపింగ్, ప్రింటింగ్, ఎన్లార్జిమెంట్లకు మాతో సంప్రతింపండి.
ఆర్మీలో అనుభవముపొందినవారి పర్యవేక్షణలో ప్రాసెస్ చేయబడును.
విశిష్టమైన శుభకార్యములు 8 & 16 M·M కలరు మూవీ తీయబడును.



డేవిస్‌కప్ పోటీలు:

యూరప్ మండలం బి సెక్షన్‌లో పశ్చిమ జర్మనీ విజయం

బెర్లిన్, మే 26 — డేవిస్ కప్ టోర్నమెంటు యూరప్ మండలం బి సెక్షన్ పోటీలలో పశ్చిమ జర్మనీ జట్టు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జట్టును 3-0 ఆధిక్యతతో ఓడించింది.

సెక్షన్ బి విజేతలు సెమీ ఫైనల్స్‌లో ఇండియా జట్టుతో ఆడవలసి వుంటుంది.

అంతకుముందు సింగిల్స్ మ్యాచిలోను, డబుల్స్ మ్యాచిలోను గెలుపొందిన పశ్చిమ జర్మనీ మొన్న రెండు రివర్స్ సింగిల్స్ మ్యాచిలోను విజయం పొందింది.

విజయం ఒంగిల్ పిల్మటాన్‌తోనూ 10-8, 6-2 6-3 స్కోరుతో ఓడించాడు. మరొక మ్యాచిలో జార్జెస్ పాస్ చెంబిర్, మహమ్మద్ అబ్దుల్ మనీ 6-1, 6-1, 6-3 స్కోరుతో విజయం పొందాడు.

మరొక రౌండ్ పోటీలో బెల్జియం జట్టు ఫిన్లాండ్ జట్టును రెండు రివర్స్ సింగిల్స్‌లను ఓడించింది.

ఇప్పుడు బెల్జియం జట్టుకు ఎట్టి పశ్చిమ జర్మనీ జట్టుకు మధ్య పోటీ జరుగుతుంది. ఇది జూన్ 12 నుంచి 14 వరకు నూరెంబర్గ్‌లో జరుగుతుంది.

ఇంటర్ ఫ్యాక్టరీ ఫుట్‌బాల్

ఇక్కడి జరుగుతున్న ఇంటర్ ఫ్యాక్టరీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో హాకిలెట్ హైలం జట్టు ప్రాగటూల్స్ జట్టుపై 6-1 స్కోరుతో విజయం సాధించింది.

హైలం జట్టులోని స్వామి, రాజేందర్, షెరీఫ్ గోల్స్ చేశారు.

ఎమర్జెన్సీలో వరదల బీభత్సం

అపార నష్టం సంభవించినట్టు అధికారుల అంచనా

బుకారెస్ట్, మే 26 — ఇటీవల వచ్చిన విపరీతమైన వరదల మూలంగా దేశంలో అంటు వ్యాధులు ప్రబలకుండా నిరోధించే నిమిత్తం రుమేనియాలోని రెండు, 55 నంపత్సరాల మధ్య వయస్సులవారికి టైఫాయిడ్ నిరోధక టీకాలు వేస్తున్నారు.

ఇంతకు ముందెన్నడు కనీ వినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదలవల్ల మొత్తం 840 వంతెనలు కొట్టుకుపోవడం కాని, దెబ్బతినడం కాని జరిగిందని, వేయి కిలోమీటర్ల రోడ్డు పనికిరాకుండాపోయిందని, 900 కిలోమీటర్ల విద్యుద్శక్తి లైన్లు పనిచేయకుండా పోయినవని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

వరదలలో కొట్టి నదుల నీటిమట్టం మామూలు స్థాయికంటే మూడువందల సెంటిమీటర్లు పెరిగిందని అధికారులు అన్నారు.

రుమేనియా ప్రభుత్వం అత్యావసరమైనకు యూనిసెఫ్, మందులను, మల్టీ విటమిన్ మాత్రలను పంపుతున్నది.

వస్త్రాలపై తిరిగి అమ్మకం పన్ను

సమగ్ర పరిశీలన తర్వాతనే కేంద్రం నిర్ణయం అని శ్రీ సంజీవయ్య హామీ

హైదరాబాద్, మే 26 — వస్త్రాలపై అదనపు ఎక్సయిజ్ సుంకానికి బదులు అమ్మకం పన్నును తిరిగి విధించే ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన పిదప ప్రభుత్వం తగిన నిర్ణయాన్ని తీసికొనగలదని ఉన్న ఇక్కడ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య హామీ ఇచ్చారు.

నిన్న సాయంత్రం సికిందరాబాద్ వస్త్ర వ్యాపారుల సంఘం తనకు సమర్పించిన స్వాగత ఎడ్రెస్‌కి మంత్రి శ్రీ సంజీవయ్య సమాధానం చెబుతూ అట్టి ప్రకటన చేశారు.

వస్త్ర వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు వస్త్రాలపై అదనపు ఎక్సయిజ్ సుంకానికి బదులు అమ్మకం పన్నును తిరిగి విధించాలన్న ప్రతిపాదనపట్ల చిరకాల తెలియజేస్తూ చేసిన ప్రకటన గురించి ప్రస్తావించి ప్రస్తుతం అమలులో వున్న విధానం సక్రమమైనదని కాదని వ్యక్తిగతంగా భావిస్తున్నట్టు శ్రీ సంజీవయ్య చెప్పాడు.

ఈ మార్పును ప్రవేశపెట్టడానికి కేంద్రం చొరవతో ప్రయత్నాలు జరుగుతున్నవి. రాష్ట్రాల ఆదాయాభివృద్ధికి ఇట్టి తిర్యు అవసరమని ముఖ్యమంత్రులు సూచించారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే తగు నిర్ణయాన్ని తీసికొనగలదని శ్రీ సంజీవయ్య స్పష్టం చేశారు.

(6 వ కాలం తరువాయి)

అయితే, శ్రీ సంజీవయ్య తన ప్రకటనను వివరించలేదు.

దేశంలో పరిపాలన సుస్థిరతకు రాజకీయ సుస్థిరత అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుత సమయంలో దేశానికి కీర్మల పైన పరిపాలనను సమకూర్చడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒక్కరే సమర్థురాలి అయిన అన్నారు.

దేశంలోని కొన్ని రాష్ట్రాలలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలకు ఎట్టిన గతి పట్టింది పేర్కొంటూ, కేంద్రంలో కూడా ఏదో పార్టీలతోకూడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎటి పిలిచి పరిస్థితులు సంభవించగలవో తాను వూహించగలనని శ్రీ సంజీవయ్య అంచనా వేశారు.

ఇండియా-బర్మాల సరిహద్దు చర్చలు

సుహృద్భావ వాతావరణంలో రంగూన్ సమావేశం ప్రారంభం

రంగూన్, మే 26

భారత్-బర్మా దేశాల ఉమ్మడి సరిహద్దు నిర్ణయ సంఘం సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైంది. సమావేశానికి బర్మాకు చెందిన కర్నల్ కీవాంగ్ అధ్యక్షత వహించారు. ఈ చర్చలు నాలుగు రోజులు సాగుతాయి.

నిన్న సమావేశం గంటసేపు జరిగింది. సమావేశానికి భారత ప్రతినిధి బృందం తరపున 15 మంది ప్రతినిధులు బర్మా తరపున 15 మంది హాజరయినారు.

ఇంతవరకు ఉభయ దేశాల మధ్య వరిహద్దు రేఖ నిర్ణయ కార్యక్రమం సాధించిన అభివృద్ధిని సమావేశంలో సమీక్షించారు. ఇంతవరకు జరిగిన అభివృద్ధికి ప్రతినిధులు సంతృప్తి వెలిబుచ్చారు.

దక్షిణ, మధ్య రంగాలలో మొత్తం 900 మైళ్ళ సరిహద్దులో సుమారు సగం వరకు రేఖ నిర్ణయమైంది. సరిహద్దు స్థంభాలు నాటారు. ఇందుకు 13 మాసాలు పట్టింది. ఇప్పుడు వర్షా ఋతువు ప్రారంభంకావడంతో పని ఆగిపోనలసి వచ్చింది

ఉత్తర దిశగా 250 మైళ్ళ సరిహద్దు రేఖ నిర్ణయం విషయమై తదనంతర దశ కార్యక్రమానికి సరిహద్దు కమిషన్ తుది రూపు మిస్తుంది.

నిన్నటి చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయని కమిషన్ వర్గాలు తెలిపాయి. కార్యక్రమాన్ని అమలుపరిచే సందర్భంగా ఉత్పన్నమయే స్వల్ప విభేదాలను గురించి పరస్పర అవగాహన వున్నదని వారు అన్నారు. ఉభయ దేశాల సర్వేయింగ్ సిబ్బంది సమక్షి చర్చల ద్వారా ఈ చిన్న చిన్న విభేదాలను పరిష్కరించుకోవచ్చునని అభిప్రాయపడ్డారు.

నిరుద్యోగ సమస్యకు తగ్గు పరిష్కారం

ప్రధాని కృతనిశ్చయురాలై వున్నట్టు శ్రీ సంజీవయ్య వెల్లడి

హైదరాబాద్, మే 26 — దేశంలో దానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కృతనిశ్చయురాలై వున్నట్టు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న ఇక్కడ చెప్పారు.

సికిందరాబాద్ వస్త్రాల వర్తక సంఘం ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

(మిగతా 3 వ కాలంలో)

లైటు రూఫింగ్సు లి., మద్రాసు వారిచే తయారుచేయబడి

ఇండ్లకు పశువుల పాకలకు కాలేజీ-స్కూలు షెడ్డులకు, వర్క్ షాపులకు, టూరింగు సినిమాహాల్సుకు, రైస్‌మిల్లులకు, పుగాకు బారన్లకు గోడౌన్‌లకు, కోళ్ళ ఫారములకు ప్రత్యేక శ్రద్ధతో వాడబడుచున్న

ఆస్బెస్టాస్ డోర్యా రేకులు

చు॥అ॥కౌం-42½ పై. (పన్నులు అదనం)

స్టాక్ లభించు ప్రదేశములు : గూడూరు • నెల్లూరు • బాపట్ల • చీలకలూరిపేట • తెనాలి • విజయవాడ • గుడివాడ • ఏలూరు • భీమవరం • పాలకొల్లు • తణుకు • తాడేపల్లిగూడెం

ఆంధ్రప్రదేశ్ మరియు మైసూరు రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు :

బాలాజీ అండ్ కంపెనీ,

చిన్నకార్ల స్టాండుపక్క, గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్ నెం. 4979

మీ మైకో ఫ్యూయెల్ ఇంజక్షన్ పరికరాలు చిరకాలం తిప్పలు పెట్టకుండా చక్కగా పనిచేయాలంటే, అసలైన మైకో స్పేర్లనే వాడండి



MICO LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు

అధికార నియుక్తులైన ప్రతినిధులు:

నేషనల్ ఆటో & హార్డ్ వేర్ స్టోర్సు, కాశీశ్వరరావు రోడ్, బకింగ్‌హాంపేట, విజయవాడ-2 ● పయనీర్ ఆటోమొబైల్సు, బ్రంకు రోడ్, గుంటూరు-1 ● శ్రీ దుర్గా డీసెల్ హౌస్, గోపాలరెడ్డి రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2 ● శ్రీ అరుణా ఆటోమొబైల్సు, రామదాసు పీఠి, పోస్టుబాక్సు నెం. 12, కాకినాడ-1 ● శ్రీ అరుణా ఆటోమొబైల్సు, బందరు రోడ్డు, విజయవాడ-2 ● శ్రీ అరుణా ఆటోమొబైల్సు, బొడారా రోడ్, రామదాసు బిల్డింగ్స్, విశాఖపట్నం-4 ● న్యూక్లిక్ డీసెల్ అండ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, రంగనాయకుల పేట, బ్రంకు రోడ్డు, నెల్లూరు ● ప్రీమియర్ ఏజన్సీస్, గిన్నెస్ కాలనీ, స్టేషన్ రోడ్డు, కర్నూలు.

MICO-1-70-MAC (B) TEL

త్వరపడండి! త్వరపడండి!! 4 రోజులు మాత్రమే!!!

రూ.10,000 బహుమతులలో గెలవండి

ఎవరొస్తుంది బర్కిలీ ఫిల్టర్ క్విజ్

1

2


3

4

మొదటి బహుమతి	రెండవ బహుమతి	మూడవ బహుమతి	ఇతర బహుమతులు
లాంబ్రెట్టా స్కూటర్	అల్విన్ కింగ్‌ప్రింట్	హెచ్.ఎం.వి. సఫారీ రేడియోగ్రామ్	100 ఆగ్ఫా క్లిక్ III కెమెరాలు

మూడు సులభదశలలో గెలవండి : 1. ఈ బొమ్మలను శ్రద్ధతో పరిశీలించండి. ఇక్కడి ప్రతి ఫోటో ఒక చలనచిత్రంలోనుంచి తీసుకొనబడినది. నటీనటులు మాత్రం యీ ఫోటోలనుంచి తప్పించడం జరిగింది. ఈ బొమ్మలకు 1 నుంచి 4 వరకు నంబర్లు యివ్వడం జరిగింది. మీరు చేయవలసినదల్లా ఇంతే. ఎంట్రీ ఫారంలో అందుకు సంబంధించిన బొమ్మ ఎదుట ఆ చలన చిత్రం పేరు, నటీనటి పేరు నింపాలి. ఇలా ఆ నాలుగు చిత్రంగా సరిగా వ్రాయాలి. 2. అలా రాసిన తరువాత యీ తదుపరి వాక్యాన్ని 20 మాటలకు మించకుండా పూర్తి చేయండి. "చిత్రసీమకు ప్రియమైన బర్కిలీ నాకుకూడా ప్రియమైనది, ఎందుకనగా.....ఈ మాటలను పరిశుభ్రంగా వేరే కాగితం పైన వ్రాయవచ్చు. లేదా పత్రికా ప్రకటన ఎంట్రీఫారంలో లో ఇచ్చిన ఖాళీ స్థలములోనయినా వ్రాయవచ్చును. ఇంగ్లీషులోనయినా లేదా తెలుగులోనయినా వ్రాయవచ్చును. పూర్తి వాక్యములేని ఎంట్రీలు చెల్లవు. 3. అలా ఎంట్రీఫారమును పూర్తిచేసిన పిదప ఐదు బర్కిలీ సిగరెట్ల ఖాళీ ప్యాకెట్లను దానితో జతపరచి, కవరుమీద "బర్కిలీ పిక్ క్విజ్", ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నం. 12, విశాఖపట్నం-1 లేదా పోస్ట్ బాగ్ నం. 5029, మదరాసు-1 చిరునామాకు పంపండి.

తొలి ముఖ్య నియమాలు : (1) ఎన్ని ఎంట్రీలయినా పంపవచ్చు. కాని ప్రతి ఎంట్రీఫారంతోను పరేపే సిగరెట్ల ఖాళీ బర్కిలీ పాకెట్లు ఐదు పంపవలయును. (2) పరిపూర్ణ సమాధానాన్ని పత్రికలలో ప్రకటించెదము. (3) ఇండియాలో నివసిస్తున్న భారతీయులకు మాత్రమే బహుమతులు వర్తిస్తాయి. పిల్లలు పంపవద్దు. ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కాలియన్ పెక్కన్ అత్వర్ కెమికల్స్ లిమిటెడ్, పాంతుస్తాన్ లాంప్స్ అసోసియేట్స్ లిమిటెడ్ వుద్యోగులు, (వారి కుటుంబం, ఆధారపడివున్నవారు) యీ పోటీలో పాల్గొనలేరు. (4) న్యాయ నిర్ణేతల నిర్ణయమే తుది నిర్ణయం. పోటీ నియమాలు, నకలులు, అదనపు కానివలసిన ఎంట్రీఫారము, బహుమతుల వివరాలు అన్ని సిగరెట్లు పాకెట్లలో లభించును.

ఈ కైపుకర్ద కత్తిరించండి

	బొమ్మ	సినిమా	నటీమణి
నంబరు 1			
నంబరు 2			
నంబరు 3			
నంబరు 4			

(పరేపే సిగరెట్లు వుండే 5 ఖాళీ బర్కిలీ ప్యాకెట్లు జతపరచాలి.)

పిలాలో దయచేసి విడి విడి అక్షరాలలో వ్రాయండి

పేరు: .....

చిరునామా: .....

వయస్సు: .....

వృత్తి: .....

.....



ఈ వాక్యమును 20 మాటలకు మించకుండా పూర్తిచేయండి. చిత్రసీమకుప్రియమైన బర్కిలీ నాకుకూడా ప్రియమైనది ఎందుకనగా .....

.....

.....

ఎంట్రీలు మే 31, 1970 లోగా చేరాలి

Printed and Published by K. L. N. Prasad at Anphra Printers Ltd Vijayawada-2 Editor : Narla Venkateswara Rao